
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 13, నవంబర్ 2024 | 16 పేజీలు



## టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను తక్షణమే ప్రారంభించాలి..



2లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



2 లో..

## కూరగాయల మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలిసి రైతులు, వ్యాపారులు, విక్రయదారులతో కలియతిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొన్న మంత్రి

ప్రభాతవార్త , హన్మకొండ బ్యూరో: లక్ష్మిపురం కూరగాయల మార్కెట్ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖఅన్నారు. మంగళవారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ, సంబంధిత శాఖల అధికారు లతో కలసి వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ లను పరిశీలించి, రైతులు, వ్యాపారులు, విక్రయదారులతో కలియతిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చారు.

## రౌడీయిజం, గుండాయిజంతో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తే ఊరుకునేది లేదు..



రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కాటారం, ప్రభాతవార్త:
రౌడీయిజం, గుండాయిజంతో అధికారులను బెదిరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. దాడి కోసం పదిరోజుల ముందు నుండి ఎవరు ఎలా ప్లాన్ చేశారో బయటపెడుతాం అని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై జరిగిన దాడిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లారని తెలిపారు. పథకం ప్రకారం కొందరు అమాయక రైతులను రెచ్చగొట్టి దాడి చేయించారని అన్నారు. సంఘటన తెలుసుకొని ప్రభుత్వం తరపున విచారణ చేపట్టినట్లు తెలిపారు.



2 లో..



2 లో..

## సర్కార్‌కు సవాల్‌గా మారిన కులగణన సర్వే

2 లో..

హన్మకొండ, బ్యూరో: నవంబర్ 12, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచార సేకరణకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న సంగతి తెలిసిందే. నవంబర్ 6న సర్వే ప్రారంభం కాగా.. ఈనెల 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల 6 నుంచి 8 వరకు ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసి స్టిక్కరింగ్ వేశారు. తెలంగాణలో మొత్తం 1,17,44,954 కుటుంబాలు ఉన్నాయని అధికారులు గుర్తించారు. అందుకు అనుగుణంగా 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి వారికి సర్వే బాధ్యతలు అప్పగించారు.

# కూరగాయల మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం







మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తాను శాసన సభ్యులుగా ఉన్నప్పుడు నిరుపేదలకు, అర్హులకు ఆదుకోవాలనే ఉద్దేశంతో మాడల్ మార్కెట్ కు శంకుస్థాపన చేసి పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. గత రాజకీయ నాయకుల ప్రాబల్యంతో అనర్హులు బినామీ పేర్ల మీద దుకాణాలు కేటాయించుకొని విక్రయదారుల నుండి డబ్బులు వసూలు చేసుకుంటూ దందా నిర్వహిస్తున్నారని తెలిపారు. దుకాణాల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, అర్హులకు అన్యాయం జరిగిందని, ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి విచారణ నిర్వహించి అనర్హులకు ఖచ్చితంగా తొలగించి లైసెన్స్ ఉన్న వారిని, నిజమైన అర్హులకు మాత్రమే పారదర్శకంగా దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కూరగాయల మార్కెట్ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుటకు గాను ప్రత్యేక కన్సల్టెన్సీ ద్వారా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించాలని, అందులో పార్కింగ్, వర్మీ కంపోస్ట్, సోలార్ ఎనర్జీ, అంతర్గత రహదారులు, డ్రైనేజ్, పార్కింగ్, వాహనాల రాకపోకలకు వేర్వేరు మార్గాలు ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలంలో కొనుగోలుదారులు, విక్రయేతలకు తడవకుండా ఇబ్బందులు కలగకుండా పెద్ద షెడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికంగా ఉన్న దుకాణ అద్దెలు తగ్గించాలని మంత్రికి విక్రయదారులు విజ్ఞప్తి చేయగా వెంటనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును చరవాణిలో సంప్రదించి అద్దెలు తగ్గించాలని కోరగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుముఖత వ్యక్తం చేస్తూ ప్రతిపాదనలు పంపాల్సిందిగా మంత్రి సురేఖను కోరారు. ప్రస్తుతం నిర్మాణం కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ లో కూరగాయలు. పూల, పండ్ల మార్కెట్ కొరకు వినియోగించు కుంటామని, నాన్ వెజ్ మార్కెట్ కొరకు సమీపంలోని స్థలంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పురాతన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మార్కెట్లో ఉన్న క్లాక్ టవర్, కార్యాలయ భవనాన్ని తొలగించడం జరగదని అన్నారు. మార్కెట్లో నిర్మిస్తున్న కొత్త భవనాన్ని ఫంక్షన్ హాల్ గా వినియోగించు కోవాలన్నారు. మర్రిచెట్టు వద్ద ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని, విఘ్నేశ్వరుడి, మైసమ్మ తల్లి దేవాలయాలు ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కొనుగోలుదారుల వాహనాలను మార్కెట్లోకి అనుమతించ కూడదన్నారు. అవుట్సోర్సింగ్ ద్వారా మార్కెట్ లో పారిశుద్ధ్యకార్మికులను, వాచ్మెన్ లను నియమించుటకు చర్యలు తీసుకొంటామని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మార్కెట్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వెండింగ్ మిషన్ ని ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ మార్కెట్లో దారుల వ్యాపారుల సమస్యలను పరిష్కరించుటకు విచ్చేసిన మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కోరిన విధంగా మంత్రి కోరిన విధంగా జి డబ్ల్యూ ఎంసీ ద్వారా 30 లక్షల రూపాయల వ్యయంతో షెడ్డు ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం లో 24 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో మంత్రి పరిశీలించి, అదేవిధంగా ఆధునిక విధానాలు హంగులతో నిర్మిస్తున్న వరంగల్ టి జి ఆర్ టి సి బస్ స్టేషన్ పనులను పరిశీలించి, పురోగతిని అధికారులు అడిగి తెలుసుకోని ఆయా పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం శివనగర్ లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, నూతన కమ్యూనిటీ హాల్ ఏర్పాటు పనులకు మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ చింతాకుల అనిల్, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఛాంబర్ ఆర్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి నిర్మల, రెవెన్యూ మార్కెటింగ్ జి డబ్ల్యూ ఎం సి పోలీస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్‌కు సవాల్‌గా మారిన కులగణన సర్వే

మొదటిపేజీ తరువాయి

### అడుగడుగునా ఆటంకాలు..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. సర్వేలో వివరాలు వెల్లడించేందుకు చాలామంది నిరాకరిస్తున్నారు. వివరాలు గోప్యంగానే ఉంటాయని ప్రభుత్వం భరోసానిస్తున్నప్పటికీ ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించడం లేదు. దీనికి తోడు.. ఫామ్‌లో మార్పుల వల్ల ఒకరోజు ఆలస్యంగా సర్వే ప్రారంభమైంది. సర్వే కోసం ఒక్కో ఇంటివద్ద 20 నుంచి 35 నిమిషాలు సమయం తీసుకుంటున్నారు. అంతేకాదు అధికారులు ఉదయం ఆఫీసులలో డ్యూటీ చేసుకుని, మధ్యాహ్నం వేళ సర్వేకు వెళ్తున్నారు. దీంతో కుటుంబ యజమానులు వారి పనుల నిమిత్తం బయటకు వెళ్తున్నారు. చాలాచోట్ల.. ఇంటి యజమానులు ఎన్నికల హామీలపై నిలదీస్తుండడంతో ఎన్యుమరేటర్లు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం సర్వే సాఫీగా సాగుతుందనే ధీమాతో ఉంది.

### సర్వేపై ప్రజల్లో చాలా అనుమానాలు..

సర్వేపై ప్రజల్లో చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సర్వే కోసం రూపొందించిన ఫార్మాట్ విషయంలో అభ్యంతరాలు తెలుపుతున్నారు జనాలు. సర్వే ఫామ్‌లో నేరుగా 56 ప్రశ్నలు ఉన్నాయి. సబ్‌గా టైటిల్‌గా ఉన్న ప్రశ్నలు లెక్కిస్తే 70కి పైగా అవుతున్నాయి. ఈ ప్రశ్నల్లో చాలావరకు వ్యక్తిగత సమాచారాన్ని అడగటంపై ప్రజలు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆస్తులు.. ఉద్యోగస్తుల జీతభత్యాలకు సంబంధించిన ప్రశ్నలు ఉండటంపై పబ్లిక్ మండిపడుతున్నారు. అన్ని వివరాలు ఎందుకు ఇవ్వాలంటూ ఎన్యుమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. పూర్తిగా కాన్ఫిడెన్షియల్‌గా ఉండే ఆస్తులను ఎలా బహిర్గతం చేస్తామంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్తులు, జీతభత్యాల వివరాలను పూర్తిగా చెప్తే ఏమవుతుందో అని భయం వెంటాడుతోంది. మరోవైపు ఈ పూర్తి సమగ్ర సమాచారంతో..ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత విధిస్తారేమోనని అనుమానం వ్యక్తమవుతోంది. గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఉండగానే మళ్లీ కొత్తగా సర్వే చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

ఏదో కహాని ఉందని..ప్రభుత్వం వివరణ ఎలా ఉన్నా.. ప్రజలు మాత్రం ఎన్యుమరేటర్లకు అన్ని వివరాలు చెప్పడం లేదు. కొందరు అయితే కనీస వివరాలు ఇచ్చేందుకు కూడా ఆసక్తి చూపడం లేదు. ఉద్యోగాలు, జీతాలు, అకౌంట్ నెంబర్లు, ఆస్తుల వివరాలు అడగటం వెనక ఏదో కహాని ఉందని మండిపడుతున్నారు. ఇచ్చిన హామీలనే అమలు చేయకుండా ఇప్పటికే వస్తున్న పథకాలకు కోత పెట్టే కుట్ర జరుగుతుందంటూ జనం తిట్లదండకం అందుకుంటున్నారు. వ్యక్తిగత ఆస్తులు ఆదాయం వంటి అంశాలను సర్వే నుంచి పక్కన పెట్టాలని కోరుతున్నారు.ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాటలను కూడా ప్రజల్లో పెద్దగా పరిగణలోకి తీసుకోవడం లేదట. ఎన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలకు ఇష్టమనిపిస్తే సమాధానం చెప్తున్నారట. లేకపోతే లైట్ తీసుకుంటున్నారట. కొందరు అయితే అన్ని వివరాలు ఇస్తున్నారు. ఇదేంటి సర్వే అన్నప్పుడు అందరి దగ్గర అన్ని వివరాలు తీసుకోవాలి కదా. కొందరు వివరాలు ఇవ్వడం లేదు. మరికొందరి దగ్గర అన్ని వివరాలు తీసుకుంటున్నారు ఇదెక్కడ లెక్క అంటూ పబ్లిక్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వే కష్టాలను ప్రభుత్వం ఎలా అధిగమిస్తుందనేదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను తక్షణమే ప్రారంభించాలి..

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం అభివృద్ధికి చేపట్టిన పనుల టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను తక్షణమే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవస్థానం, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, జాతీయ రహదారులు తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్ పనులు పూర్తి చేయుటకు టెండర్ల ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వద్దకు వెళ్ళు రహదారిలో ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్స్ ఉన్నందున సౌకర్యవంతంగా మార్చాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికార్లను ఆదేశించారు. గోదావరి ప్రధాన ఘాట్ వద్ద స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు శాశ్వత ప్రాతిపదిక నిర్మించుటకు అంచనాలు తయారు చేయాలని, అనుమతులు ఇస్తామని పేర్కొన్నారు. అలాగే మెయిన్ ఘాట్ వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. 100 గదుల సత్రం, అన్నదాన సత్రం పనులు పూర్తి చేయుటకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. టాయిలెట్ బ్లాక్స్ పనులు పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేశామని పనులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో కాలేశ్వరం టోల్ గేట్ ఏర్పాటు చేసి, వచ్చే ఆదాయంతో గోదావరి నది ఘాటు వద్ద పరిశుభ్రత పనులు, స్నాన ఘట్టాలు మరియు ఘాటు వద్ద విడిచిన బట్టలు, పాలిథిన్ కవర్స్ వ్యర్థాలను శుభ్రం చేయించు పనులు, వ్యర్దాలు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించు పనులు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి నది వద్ద భక్తులు పాటించాల్సిన నియమాలపై సైన్ బోర్డులు, లైటింగ్ మరియు తాగునీరు సరఫరా చేయుట, భక్తుల వాహనాలు నిలుపుదల చేసేందుకు పార్కింగ్ స్థల సేకరణ చేయాలని తెలిపారు. సులబ్ నుండి వెలువడే మురుగునీరు గోదావరిలో కలవకుండా పనులను చేపట్టాలని ఆదేశించారు. స్త్రీలు బట్టలు మార్చుకునేందుకు శాశ్వత ప్రాతిపదిక గదుల నిర్మాణం చేపట్టాలని సూచించారు. గోదావరి నది మెట్ల వద్ద భక్తులు స్నానాలు చేసేందుకు శాశ్వత షవర్లు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మెయిన్ ఘాట్ వద్ద శాశ్వత ప్రాధిపదికన టాయిలెట్ బ్లాక్స్ నిర్మించుటకు ప్రణాళికలు, అంచనాలు తయారు చేయాలని పేర్కొన్నారు. మెయిన్ ఘాటు వద్ద ఏర్పాటు చేసిన రెండు మంచినీటి ట్యాంకులు వద్ద డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద భక్తులు వాహనాలు నిలిపేందుకు శాశ్వత పార్కింగ్ కొరకు స్థల ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ ఘాట్ నుండి విఐపి ఘాట్ వరకు గోదావరి నది ఒడ్డున అదనపు ఘాట్ నిర్మించుటకు స్థల సేకరణ చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. మహదేవపూర్ కాళేశ్వరం క్రాస్ రోడ్ పై గతంలో ఉన్న దేవస్థానం ఆర్చి గేటును కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్లు తీసుకొచ్చే సందర్భంలో తొలగించినందున తిరిగి నూతన ఆర్చ్ నిర్మించు పనులు మొదలు పెట్టాలని జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవస్థానం, పంచాయతీరాజ్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజం, గుండాయిజంతో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తే ఊరుకునేది లేదు..

మొదటిపేజీ తరువాయి

ఈ దమన కాండకు పాల్పడిన కుట్రదారులు ఎవరో విచారణ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రజాస్వామిక స్ఫూర్తితో ముందుకు వెళ్తుందని తెలిపారు. అధికారం పోయిందని ఆక్రోశంతో ప్రభుత్వం మంచి పని చేస్తోన్నా అడ్డుకుంటున్నారని అన్నారు. మేం వేసే ప్రతి అడుగులో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేద్దామంటే వాటిని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారన్నారు. ఉన్నతాధికారులపై దాడి వెనక ఎవరున్నారో, రాష్ట్రం అభివృద్ధి కాకుండా చేయాలని ఎవరు చూస్తున్నారో బయటపెడుతాం అని అన్నారు. దాడి సంఘటనలో ఎవరి వైఫల్యం ఉన్నా చర్యలు తీసుకుంటాం అన్నారు. ఏ అంశాన్నైనా రాజకీయం చేయాలనే ఆలోచన మాకు లేదన్నారు. కేటీఆర్ ఎందుకు ఢిల్లీ వెళ్ళారో మాకేం తెలుసని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు బీజేపీకి ఏటీఏం గా మారాయా? ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించిన కేసీఆర్ మాకు వారసత్వంగా ఇచ్చారని అన్నారు. జార్ఖండ్, మహారాష్ట్రలో కాంగ్రెస్ గెలవబోతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పొద్దున మాట్లాడితే బీజేపీ సాయంత్రం మాట్లాడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటై కాంగ్రెస్ పార్టీపై దాడి చేస్తోందని ఆరోపించారు. లగచర్లలో పదివేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ప్రజల పేరు చెప్పుకొని బీఆర్ఎస్ నేతలు బాధ పడుతున్నారని అన్నారు.

## రెవిన్యూ అధికారులపై దాడి అమానుషం

గార్ల, నవంబర్12 (ప్రభాతవార్త):



విధులలో ఉన్న జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులపై దాఢి చేయడం అమానుషం, హేయమైన చర్యని తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అన్నారు. జిల్లా కలెక్టర్, రెవిన్యూ ఉద్యోగులపై జరిగిన దాఢిని ఖండిస్తు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు వికారాబాద్ జిల్లా ఉన్నతాధికారి కలెక్టర్, రెవిన్యూ ఉద్యోగులపై దాడిచేయడం అప్రజాస్వామిక చర్యఅని దోషులపై చర్యలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్‌నాయక్, ఆర్ఐలు, సిబ్బంది తదితరులున్నారు.

## పంచాయతీ కార్మికుల కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

గార్ల, నవంబర్12 (ప్రభాతవార్త):



గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు అందక కుటుంబపోషణ భారంగా మారిందని, ఆర్థికంగా ఇబ్బందులతో సతమతమవుతున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ గ్రామపంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో గార్లమండల కేంద్రానికి శుభకార్యక్రమంలో పాల్గొనుటకు వచ్చిన సిపిఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రంను మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్బంగా సంఘం జిల్లా అధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి మాట్లాడుతు జీపి పారిశుధ్య కార్మికులకు వేతనాలు అందడం లేదని పెండింగ్ వేతనాలు చెల్లించాలని, 51వజీఓను సవరించి 60వజీఓ ప్రకారం వేతనాలు అందేవిధంగా, 2వపిఆర్సి పరిధిలోకి కార్మికులను తీసుకోవాలని ఉద్యోగభద్రత, ఆరోగ్యభీమా కల్పించాలని, నాలుగోతరగతి ఉద్యోగులగా గుర్తించాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కార్మికుడు మృతిచెందితే 30వేలు మట్టిఖర్చులు ఇవ్వాలని, పంచాయితీ నిధుల నుండి 10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పిడమర్తి దాను, సయ్యద్ దస్తగిరి, పంచాయితీ కార్మికులు, తదితరులున్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, నవంబర్12 (ప్రభాతవార్త):

దేశభవిష్యత్, భవితవ్యాన్ని నిర్దేశించుకొనేందుకు వజ్రాయుదం లాంటి ఓటు హక్కును అర్హత కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఇస్లావత్ చాంప్లా అన్నారు. మంగళవారం కళాశాలలో ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్‌విఈఈపి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని, 17సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు, యువ, విద్యార్థులు ఫాం6 ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. వజ్రాయుధం లాంటి ఓటు సద్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని ఎన్నుకొని అభివృద్దిని నిర్దేంచుకోవచ్చని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఈసదాఅవకాశాని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అడబాల ప్రసాదరావు, అధ్యాపకులు వేముల రవీందర్, సిహెచ్ సత్యనారాయణ, గొడుగు సోమన్న, జోగ్యానాయక్, నాగేశ్వరావు, రాంబాబు, డాక్టర్ యు.శ్రీనివాస్‌రావు, ప్రవంతి, సంధ్య, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

## సురారములో బాలిక ఆత్మహత్య

ప్రభాత వార్త ఎల్కతుర్తి

సురారం గ్రామములో బాలిక మృతి చెందిన సంఘటన గ్రామస్తులకు కలత చెందించింది వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్లో కుటుంబసభ్యుల ఫిర్యాదు ప్రకారం గడ్డం శరణ్య 17 ఒ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న క్రమములో మంగళవారం కాలేజీకి పోయి చదువుకోమన్నందుకు ఎవ్వరు లేని సమయంలో నా కుతురు హాంగింగ్ వేసుకొని మృతి చెందిందని శరణ్య తండ్రి మల్లేశం ముత్యాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తు వారి ఫిర్యాదులో తెలిపారు.మృతి చెందిన విద్యార్థిని చూసి స్నేహితులు గ్రామస్తులు శోక స్సాద్రంలో మునిగారు. మృతి చెందిన శరణ్యకు పంచనామ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోదావరి రాజకుమార్ తెలిపారు.

## రైతులను విభజించ వద్దు సంక్షేమమే కోరుకోవాలి!!

**దొడ్డు వడ్లుపండించే రైతులకు కూడ రూ 500 బోనస్ ఇవ్వాలి...**

**తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ :**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రములో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హిగ్గె భాస్కర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాష్ట్రంలో దొడ్డు వడ్లు పండించే రైతులు కాదా? అని అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు సన్నాలతో పాటు దొడ్డు రకం వడ్లు పండించే వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట కోతలు జరిగి రెండు నెలలు దాటుతున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పంట కొనుగోళ్లు పూర్తిస్థాయిలో జరగకపోవడంపై విడ్డూరంగా ఉందని అన్నారు. అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిపోయ్యిద ఇప్పటికే నష్టపోయిన రైతులు.ధాన్యం కొనుగోలు జరుపకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్ర సర్కారు రైతులకు అండగా నిలవాలని కోరారు. వానాకాలంతో పాటు యాసంగి సీజన్ కు సంబంధించిన పెట్టుబడి సాయం కింద భరైతు భరోసాఖి అందజేసి.. ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. రైతు సంక్షేమ సర్కార్ అని మాటల్లో చెప్పడమే కాకుండాచేతల్లోనూ చేసి చూపించాలని ఈ సందర్భంగా హింగే భాస్కర్ అన్నారు.

## 16న ఉద్యోగం మేళ రిజిస్ట్రేషన్

భీమదేవరపల్లి నవంబర్ 12 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నిరుద్యోగులు ఈనెల 16న ఉద్యోగం మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపిడిఓ వీరేశం తెలిపారు. మంగళవారం రోజున ఎంపీడీవో వీరేశం తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వంలో అనుసంధానమైన దుబాయ్ లోని టాంకాం, ఒయాసిస్ మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ లోని ఉద్యోగాలకు ఈ నెల 16న ముల్కనూర్ రైతు వేదికలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు మొదటి సారి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అధికారులు సంతోషం వ్యక్తం చేసిన రైతులు...ప్రభాత వార్త ఎల్కతుర్తి ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఐకెపి సీసీఐ సొసైటి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పోలీస్ అధికారి సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్ మంగళవారం రోజున ప్రత్యక్షంగా రైతుల వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మండల కేంద్రం లోనే కాకుండా దండేపల్లి, సూరారం ఇతర గ్రామాలలో నీ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు దళారులు మాటనమ్మొద్దని కోతలు తూకం .మిల్లర్లు మోసం చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వెంట సిబ్బంది బక్కయ్య, రాజు, సెంటర్ల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బల్దియా అడిషనల్ కమిషనర్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్



కార్పొరేషన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ గా ఇటీవల నియమితులైన ఈసంపల్లి జోన్నా మంగళవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ను ఓ సిటీలోని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ కు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా జిడబ్ల్యుఎంసి పరిధిలోని ప్రాంతాల పురోగతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని నూతన అడిషనల్ కమిషనర్ కు మంత్రి సూచించారు.

## సమ్మె దిశగా ఎంజీఎం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

**జీతాలు ఇవ్వడానికి బడ్జెట్ లేదా?**

**ముందస్తుగా ఎంజీఎం సూపరెంటెంట్ కు సమ్మె వినతిపత్రం**

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్



వరంగల్ ఎంజీఎం లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రవేట్ పార్ట్నర్షిప్ అయిన మెడల్ దయాగ్నస్టిక్ ఎంజీఎం ప్రభుత్వంతో కుదిరించుకున్న ఉద్యోగాలు సిటి ఎమ్మారై ఒప్పందం లో భాగంగా ఉద్యోగులు ఏడు సంవత్సరాలుగా పనిచేస్తూ పేషంట్లకు సేవలందిస్తున్నారు. ఒప్పంద కాంట్రాక్టు ముగియడంతో వీరందరూ నిరుద్యోగులుగా మారారు. వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అప్పటి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటేల్ స్థానిక ఎమ్మెల్యేల ద్వారా 13 మందిని సీనియర్ అయిన సిబ్బందిని ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా గతంలో నియమించుకోవడం జరిగింది. ఇందులో భాగంగా 4 డార్క్ రూమ్ రేడియోగ్రాఫర్ 4 సిటీ స్కాన్ టెక్నీషియన్ , 5డాటా ఎంట్రీ ఆపరేటర్స్ ఉన్నారు. వీరు చాలా తక్కువ జీతానికి ఆరోగ్యశ్రీ నుంచి జీతాలు తీసుకుంటూ విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం లో అందరికీ జీతాలు పెరిగినప్పటికీ ఈ 13 మందికి మాత్రం పెరగకుండా పాత జీతాన్ని కొనసాగించిన చాలీచాలని జీతంతో వారు ప్రాణాలను సైతం చేయకుండా భయంకరమైనటువంటి కోవిడ్ సమయంలో సేవలందించి కొంతమంది కరోనా బారిన పడటం జరిగింది. అయిన కూడా రోగులకు ఎమర్జెన్సీ సేవలందించిన మాట వాస్తవం కాదా..? ఇంతకు ముందు ఉన్న సూపరెంటెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్యశ్రీ నుండి జీతాలు చెల్లించడం వీలు కాదని చెప్పిన వక్షంలో గత 10 (పది) నెలలుగా ఎమర్జెన్సీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటివరకు జీతాలు లేక ఇవ్వడానికి అదనపు నిధులు లేక కుటుంబ భారాన్ని మోయలేక సతమతమవుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ను కలిసి తమ బాధను విన్నవించుకున్నప్పటికీ డీఎంఈ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకోవాలని తెలుపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో జీతాలు లేక డిఎం ఈ కార్యాలయం చుట్టూ తిరగలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇట్టి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా విన్నవించుకుంటు కాంగ్రెస్ ప్రభుత్వం లో నైనా మాకు న్యాయం జరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా కొంతమంది ఎంజీఎం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పై పేర్కొన్న అంశాల పై ముందస్తుగా ఎంజీఎం సూపరెంటెంట్ కు సమ్మె వినతిపత్రం సమర్పించారు.

## అధికారులపై దాడికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఐనవోలు,నవంబర్12,ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా లంగచెర్ల గ్రామం లో కలెక్టర్ ప్రతీక జైన్,ప్రత్యే క అధి కారి వెంకట్ రెడ్డిల వాహనాలను ధ్వంసం చేసి దాడికి దిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర సిస్తూ మంగళవారం మండల కేం ద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆ వరణలో తాసిల్దార్ విక్రమ్ కుమా ర్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.సందర్భం గా టీజీటీఏ రాష్ట్ర నాయకులు వి క్రమ్ కుమార్ మాట్లాడుతూ ఇలాం టి సంఘటనలు పునరావృత్తం కా కుండా బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరా రు.అనంతరం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసి యేషన్ హనుమకొండ జిల్లా అధ్య క్షులు మరుపట్ల మల్లయ్య మాట్లా డారు.జిల్లాస్థాయి అధికారులకే భ ద్రత లేనప్పుడు కిందిస్థాయి ఉద్యో గుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ సంఘటనపై తక్షణమే ఉన్నతా ధికారులు ప్రభుత్వ స్పందించి బా దులపై చర్యలు తీసుకొనుటకు పోలీస్ శాఖ అధికారులకు ఆదే శాలు జారీచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ అనిల్ కుమార్,మండల గిర్దవర్ రాణి, అదనపు గిర్దవర్ మల్లయ్య, జూనియర్ సహాయకులు రమేష్, మొహినుద్దీన్,విజయ,జయ శ్రీ సాంబరాజు, ధరణి ఆపరేటర్ సత్య,ఐలయ్య, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.






## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

*మహాముత్తారం, నవంబర్ 12, (ప్రభాతవార్త)*



మహాముత్తారం మండలంలోని కోణంపేటలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులకు కలుగు ప్రయోజనాలు, పథకాల గురించి కళజాత బృందం చేత మ్యాజిక్ చేస్తూ వివరించారు. మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ అకౌంట్ కలిగి ఉండాలని, అలాగే సామాజిక భద్రత పథకాలు అయిన పిఎమ్ఎస్ బివై,పీఎంజేజేబివై , ఏపివై లాంటి పథకాలు అందరూ కలిగి ఉండాలని, సైబర్ క్రైం భారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ లు బాలకృష్ణ, రాజేష్, సీఎస్ పి రమాకాంత్ మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి రెవెన్యూ ఉద్యోగుల నిరసన

**వికారాబాద్ కలెక్టర్ పై జరిగిన దాడిని ఖండించిన కాటారం రెవిన్యూ ఉద్యోగులు**


*కాటారం, నవంబర్ 12, (ప్రభాతవార్త)*



వికారాబాద్ జిల్లా లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు ఇతర అధికారులపై దాడి చేయడం హేయమైన చర్య అని కాటారం తహసీల్దార్ ఆర్. నాగరాజు అన్నారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తాసిల్దార్ నాగరాజు తో పాటు రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఔషధ పరిశ్రమ ఏర్పాటుకు వెళ్లిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై దాడికి పాల్పడిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులకు రక్షణ కల్పించాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో రెవెన్యూఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కలు, కోతుల దాడులను అరికట్టాలి

*బచ్చన్నపేట, నవంబరు 12 (ప్రభాతవార్త) :*



గ్రామాలలో కుక్కలు, కోతుల దాడులను అరికట్టాలని సీపీఎం పార్టీ సభ్యుడు తాడం రాములు అన్నారు. మండలం పుల్లగూడెం గ్రామంలో సోమవారం జరిగిన ఊరకుక్కల దాడిలో మేకపిల్లలు చనిపోయిన కుటుంబ యజమాని మేడమైన భిక్షపతిని కలిసి సీపీఎం బృందం సభ్యులు పరామర్శించారు. మండల కమిటీ సభ్యులు రాములు మాట్లాడుతూ ఊర కుక్కలు, కోతుల దాడులను అరికట్టాలని, గ్రామసెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ దీనిపై స్పందించి చర్య తీసుకోవాలని లేదంటే సీపీఎం పార్టీగా ప్రజలను సమీకరించి గ్రామపంచాయతీ ఎదురుగా ధర్నాచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మన్నెకల్పన, అమ్మరాజు, నర్సింహులు, ముచ్చెనపల్లి కుమార్, రాములు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ పొందిన ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారులు

*కాటారం, నవంబర్ 12, (ప్రభాతవార్త)*



ఈనెల 8 నుండి 10వరకు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ టోర్నమెంట్ లో అత్యంత ప్రతిభ కనబర్చి ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తరుపున కాటారం హ్యాండ్బాల్ అకాడమీ గురుకులం క్రీడాకారులు టీ. జితేందర్, బి. వంశీ, బి. చందర్ బి. నరేష్, ఎం. సాయితేజ జె. శేషు క్రీడాకారులు మరియు జిల్లా జట్టు కోచ్ గా వెంకటేష్ వ్యవహారించిన్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో వరంగల్ టీం కెప్టెన్ గా వ్యహరిస్తూ మరియు బెస్ట్ ప్లేయర్ అవార్డు టీ. జితేందర్ అందుకున్నారని, అలానే యు /14 ఇయర్స్ లో కూడా వరంగల్ జట్టు గోల్డ్ మెడల్ పొందడం జరిగిందని తెలిపారు. ఇందులో కూడా ట్రైబల్ క్రీడాకారులు ముగ్గురు ఉన్నారు బి. అజయ్, బి . దేవేందర్, ఎం. శ్రీధర్ పాల్గొని మొదటి స్థానంలో గెలుపొందారని తెలిపారు. ఈ విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ బి. లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ . రాజేందర్ , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, బలరాం వెంకటయ్య, పీడీ మహేందర్, పి.ఈటి శ్రీనివాస్, హ్యాండ్బాల్ కోచ్ వెంకటేష్,ఉపాధ్యాయులు హార్షం వక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రికవరీ మొబైల్స్ను బాధితులకు అందచేసిన సీఐ దామోదర్రెడ్డి

*జనగామ టౌన్, నవంబరు 12 (ప్రభాతవార్త) :*



బాధితులు ఏదోఒక విధంగా వారి మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్న బాధితులకు వారి ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి సీఐ పి.దామోదర్రెడ్డి అందచేశారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్న పలువురు బాధితులకు సీఐ దామోదర్రెడ్డి వారి వారి మొబైల్ ఫోన్లను అందచేశారు. అనంతరం సీఐ దామోదర్రెడ్డి మాట్లాడుతూ ప్రయాణంలోకానీ, షాపింగ్లో కానీ బాధితులు తమ ఫోన్ను మరిచిపోవడం లేదా పోగొట్టుకోవడం జరుగుతుందని, ఇలాంటి సందర్భంలో వెంటనే పోలీసులను ఆశ్రయిస్తే సీఈఐఆర్ పోర్టల్ ఆధునిక సేవల ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కె.రాజన్బాబు, భరత్ పాల్గొన్నారు.

**– రఘునాథపల్లిలో..:** రఘునాథపల్లి గ్రామానికిచెందిన రణధీర్రెడ్డి గత సంవత్సరం పొగొట్టుకున్న ఫోన్ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆంధ్రప్రదేశ్లోని ఏలూరులో ఉన్న ఫోన్ను రికవరీ చేసి అతనికి అప్పగించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఇప్పటివరకు 73మొబైల్ ఫోన్లను రికవరీ చేసి వాటి యజమానులకు అందచేయడం జరిగిందన్నారు.

## అన్నపూర్ణ కాశీవిశ్వేర స్వామి ఆలయంలో అఖండ ధర్మదీపం ప్రతిష్ట

*గార్ల, నవంబర్12 (ప్రభాతవార్త):*



మండలంలోని రాజ్యతండా గ్రామంలోని శ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేరస్వామి దేవాలయంలో అఖండ ధర్మదీపం ప్రతిష్ట చేయబడునని ఆలయ పూజారి డి.శ్రీనుస్వామి తెలిపారు. మండల కేంద్రం నుండి అప్పసముద్రం కట్టమీదుగా 1.5కి.మి కూతవేటు దూరంలో గల రాజ్యతండా గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీశ్రీశ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశర స్వామి ఆలయంలో కార్తీకమాసోత్సవాలలో భాగంగా ఈనెల15న కార్తీకపౌర్ణమీ శుక్రవారం సాయంత్రం భక్తిశ్రద్దలతో నూతనంగా అఖంఢధర్మ దీపం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అఖండ ధర్మదీపం ప్రతిష్ట కార్యక్రమంలో అత్యధికగా భక్తులు పాల్గొని స్వామివారి కృప, కటాక్షంలను పొందాలని కోరారు. ఈఅఖండదీపం కార్యక్రమంలో పాల్గొని ఇంటి యజమాని ప్రతిరోజు తమ ఇంట్లో దీపం వెలిగించుకోవడం మూలానా అష్టఐశ్వర్యాలు పొందుతారని శాస్త్రప్రకారం తెలుస్తుందని ఆయన పెర్కోన్నారు. ఈనె15న కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జామునుండియే స్వామివారికి నిష్టగా అభిషేకాలు చేయడం జరుగుతుందని భక్తులు అభిషేకాల కార్యక్రమంలో పాల్గొని అన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేరస్వామి కృపకు ప్రాప్తులు కాగలరని, మద్యాహ్నం ఆలయ ఆవరణంలో అన్నపూర్ణ దేవి స్వరూపం స్వామివారి అన్నప్రసాదం భక్తులు స్వీకరించాలని సాయంత్రం అఖండ ధర్మదీపం ప్రతిష్ట ఉంటుందని భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని పూజారి కోరారు.

## మతోన్మాద బిజెపిపార్టీని నిలువరించాలి

**-రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

*గార్ల, నవంబర్12 (ప్రభాతవార్త):*



మతోన్మాద విధానాలను అమలుచేస్తు హిందుమతాన్ని ప్రజలలో బలవంతంగా రుద్దుతూ ప్రమాదభరితంగా మారుతున్న బిజెపిపార్టీని నిలవరించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వరలింగం కవిత దంపతుల కుమారుడు లెనిన్ యామినిలతో మండల కేంద్రంలో జరిగిన వివాహం సందర్భంగా ఆయన పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు మూడవసారి కేంద్రంలో ప్రధానిగా అధికారంలోకి వచ్చిన నరేంద్రమోది అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో లౌకిక ప్రజాస్వామ్య విధానాలకు తూట్లు పొడిచే విధంగా విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ స్థానంలో మనుధర్మశాస్త్రాన్ని తీసుకవచ్చే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని ఇలాంటి రాజకీయపార్టీకి సిఎం చంద్రంబాబు నాయుడు, నితీష్కుమార్,లు వారి స్వార్థరాజకీయాల కోసం మద్దతు పలుకుతున్నార్నారు. రాష్ట్రంలో అమలుకు సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఖజానా బడ్జెట్ లేదనే సాకుతో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపనా చేస్తుందని, అందుకు రాష్ట్రంలో అధికారం దక్కించుకోవాలని బిజెపిపార్టీ గుంటకాడ నక్కలా సిద్ధంగా ఉందన్నారు. కులగణన, సామాజిక ఆర్థికసర్వేలపై రాష్ట్రప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని సూచించారు. చ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో బిజెపిపార్టీని నిలవరించేందుకు అభ్యుదయ వాదులు, సామాజికశక్తులు, వామపక్షపార్టీలు ఏకంకావాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, గడ్డిపాటి రాజారావు, జవ్వాజి నరసింహారావు, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, ఇమ్మడి గోవిందు, బొబ్బ ఉపేందర్రెడ్డి, చింత ఎల్లయ్య, వివిధ రాజకీయపార్టీల నాయకులు కస్నానాయక్, గుండా వెంకటరెడ్డి, గంగావత్ లక్ష్మణ్నాయక్, హతీరాంనాయక్, తదితరులు శుభకార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్కు గురై పాడిగేదే మృతి

*గార్ల, నవంబర్12 (ప్రభాతవార్త):*



మేతమేస్తు ప్రమాదవశాత్తు విద్యుత్ షాకుకు గురై పాడిగేదే మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. స్థానికులు, బాధిత యజమాని తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్కు చెందిన సింగ్ప్రేమ్కు చెందిన పాడిగేదే రోజులాగే మేతకు వెళ్ళింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగం ఆవరణంలో గేదే మేత మేస్తు విద్యుత్ షాక్కు గురై మృతిచెందిందని తెలిపారు. మృతిచెందిన పాడిగేదే సుమారు 70వేల రూపాయలు ఖరీదు చేస్తుందని పాడిగేదే పాలతో కుటుంబ పోషణ చేసుకుంటున్నామని, ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# వసతి గృహాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

ప్రభాతవార్త సుబేదారి:

వసతిగృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్య మైన విద్యనందించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల గదులను పరిశీలించారు. అదనంగా నిరి మ్మస్తు న్న పన ుల వివ రాలను సంబంధిత శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతంగా త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి నాం ాయణ, దామెర తహశీల్దారు జ్యోతి వరలక్ష్మి , ఎంపిడి.ఓ శ్రీనివాస్‌రెడ్డి, గిరి జన సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, ప్రధ ానోపాధ ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రభాతవార్త సుబేదారి:

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ పై కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన తీవ్రంగా ఖండిస్తు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమా లు చేపట్టారు జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు ఆకవరం ు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఒకటి తప్పక ఉంటుందని పేర్కొంటూ దాడి ని ఖండించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్రెస బాధ్యులు భాస్కర్ మాట్లాడుతూ ఎంతటి వారైనా సరే చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని, అధికారుల మీద దాడులు చేయడం అంత్యత హేయమైన చర్య అని పేర్కొంటూ,ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ




అభిప్రాయాన్ని వెలిబుచ్చే స్వతంత్రం వుంటుందని,దాడులు సమస్యలకు పరిష్కారం కాదని అన్నారు.ధర్నా లో పాల్గొన్న జేఏసీ నేతలు మాట్లాడుతూ దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పనికెల రాజేష్,కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్,రాము నాయక్,సారంగపాణి, మోయిజ్, లక్ష్మీ ప్రసాద్, గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు మురళీధర్ రెడ్డి,డాక్టర్ ప్రవీణ్,అన్వర్,శ్రీనివాస్ రెడ్డి,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు దాస్య నాయక్,రాజు, పెన్షనర్ల సంఘం నేతలు శంకర్,నారాయణ చారీ, ఉద్యోగ సంఘాల నేతలు రాజమౌళి,సురేష్,అశోక్,రాజీవ్, అనూప్,ప్రణయ్,శ్రీనివాస్,యమున, పావని,శ్రీలత, రాజమణి,రజిత, నాగరాణి,స్వాతి, తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ సమస్య పై యువత గళం ఎత్తాలి

, ప్రభాతవార్త బాలసముద్రం :

హనుమకొండ: దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయాలని చేసే పోరాటానికి ,యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారు. హనుమకొండ, రాంనగర్ లో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, ఎన్నికల అప్పుడే ఓట్ల కోసం హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత విస్మరిస్తుందని, ఒకవైపు నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే, రైల్వే రంగంలో మాత్రం రిటైర్డ్ అయిన వాళ్లకు మళ్ళీ ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం చేయడం, నిరుద్యోగ యువతను విస్మరించి నట్లు అవుతుందని, రైల్వే రంగాల్లో రిక్రూట్మెంట్ ని బ్యాన్ చేసిందని, యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే దాన్ని పట్టించుకోకుండా, బిజెపి నాయకులు మాత్రం వివిధ




రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని, అసలు సమస్యను చర్చకు రాకుండా, యువత ప్రశ్నించకుండా ఉండేందుకు కోసం సమస్యను పక్క త్రోవ చేస్తున్నారని, మతం పేరుతో రాజకీయాలను చేస్తూ, సమస్యలు మాత్రం పట్టించుకోవడంలేదని, ఒకవైపు నిరుద్యోగం ధరల పెరుగుదల తో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, వాటిని నిర్మించడంలో బిజెపి విఫలమైందని అన్నారు. నోముల కిషోర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, డి.తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు ఎన్ ,మోనిక, కర్ణాకర్, అనిల్, సతీష్ ,అశోక్, కుమార్ లు పాల్గొన్నారు

# బిసిఐ, హెచ్ ఎం పద్ధతులు అమలు బేష్

శాయంపేట నవంబర్ 12 ,ప్రభాతవార్త :

బిసిఐ, హెచ్ ఎం పద్ధతులు అమలు చేస్తున్నటువంటి రైతులు భేష్ స్వీడన్, బంగ్లాదేశ్. సంబంధించిన హెచ్ ఎం ప్రతినిధులు అబిక్, గగన్ బన్సాల్, అన్న డైవర్సిటిల్, కార్నర్ దీన్ని గన్ స్టోన్. అన్నారు కొత్తగట్టు సింగారం గంగిరేణి గూడెం గ్రామంలో బి సి ఐ, హెచ్ ఎం ప్రాజెక్టు కార్యక్రమాలలో రైతులు అమలు చేస్తున్నటువంటి డెమో క్షేత్రంలో అమలు చేపట్టినటువంటి కార్యక్రమాలను గురించి రైతు నోముల స్వావి ఎనాథన్, ఆలేటి సరిత తిరుపతి లను అడిగి తెలుస ుకున్నారు. ఈ అమలులో భాగంగా గ్రామంలో వ్యవసాయ నూతన విధానాలను అమలు పరచడమే కాకుండా మహిళ సాధికారతను మెరుగుపరచడం కొరకై సంయుక్త కార్యక్రమాలు ఎంతో మేలు జరుగుతుందని ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ పుల్లూరి వంశీకృష్ణ, ప్రజ్వల్ సీఈవో పెద్దపల్లి రామ్మూర్తి, ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి,ఎంఐఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్ ,పి యు మేనేజర్ జి మానస, క్షేత్ర సిబ్బంది భానుమతి, సునీల్ ,బంగ్లాదేశ్, స్వీడన్, జర్మనీ ప్రతినిధులు పాల్గొన్నారు

# హనుమకొండ హైదరాబాద్ డీలక్స్ బస్సుల మహిళా ప్రయాణికుల లక్కీ డిప్ విజేతలు.

నవంబర్ 12 ప్రభాతవార్త బాలసముద్రం

:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, హన్మకొండ డిపో పరిధిలో నడుస్తున్న హన్మకొండ నుండి హైదరాబాద్ కు డీలక్స్ బస్సుల లో మహిళా ప్రయాణికులకు హనుమకొండ బస్టాండ్ ప్రాంగణంలో మంగళ వారం రోజున డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) మాధవరావు చేతుల మీదుగా లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు విలేకరులతో మాట్లాడుతూ మహిళలు డీలక్స్ బస్సులలో ప్రయాణము చేసి సురక్షితముగా వారి గమ్య స్థానాలకు చేరుకొని లక్కీ డ్రా నందు బహుమతులను గెలుచుకోగలరని తెలిపారు.బహుమతులు అందుకున్న విజేతలు: 1. లీ ల్పి(ఫోన్:7981314836) 2. ద్రి ల్పి(ఫోన్:9652250322 ) 3. లీ ల్పి(ఫోన్:9014072550) హనుమకొండ డిపో మేనేజర్ బి.ధరమ్ సింగ్ గారు మాట్లాడుతూ డీలక్స్ బస్సుల్లో ప్రత్యేక గిఫ్ట్ బాక్స్‌లను ఏర్పాటు చేశామని, మహిళా ప్రయాణికులు బస్సు దిగేముందు తమ టికెట్ వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి గిఫ్ట్ బాక్స్‌లో వేయాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా నిర్వహించి, గెలుపొందిన మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీ లీ. మాధవ రావు, శ్రీమతి జ్యోత్స్న డిపో మేనేజర్ జూలి2 గారు ,అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) శ్రీమతి నాజియా సుల్తానా, మొహమ్మద్ గౌస్ మొహియుద్దీన్, మొహమ్మద్ అలీ, కే. వి. రెడ్డి మరియు సిబ్బంది బస్టాండ్ లోని ప్రయాణికులు పాల్గొన్నారు.






# కుల గణన సామాజిక సర్వేను స్వాగతిస్తున్నాం.

శాయంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కుటుంబ సర్వేను స్వాగతిస్తున్నామని ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సలీం పాషా అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక,ఆర్థిక,విద్య, రాజకీయ,ఉపాధి సర్వేతో సబ్బండ వర్గాల ప్రజల సామాజిక ప్రగతికి కావాల్సి న వాటాను ప్రతి ఒక్కరు సంపాదించుకోవచ్చని కుల గణన స్పష్టంగా తెలుస్తుందన్నారు.కుల గణనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలందరూ సర్వేకు వచ్చే సిబ్బందికి పూర్తి వివరాలు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం 45వ కాలమ్ లో బీసీల సంచార కులాల గురించి ముందు చేర్చి తర్వాత తీసివేత చేయడానికి కారణాలను తెలుపాలని అన్నారు.రాష్ట్రంలో 52 సంచార కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.దశాబ్దాలుగా ప్రత్యేక గుర్తింపుకు నోచుకోని సంచార జాతులు ప్రశ్నార్థకంలో కేంద్రప్రభుత్వ నిధులు.సంచార, అర్ధ సంచార,డి నోటిఫైడ్ కాలం చేర్చాలని తీసివేయడం అనేనిర్ణయం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సర్వే బృందానికి కావలసిన సమాచారం అందించి సహకరించాలి.

.శాయంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త

: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమగ్ర కుల గణనసర్వే కోసం ఇంటి వద్దకు వచ్చే సర్వే బృందానికి కావలసిన పూర్తి సమాచారాన్ని అందించి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబాసి కృష్ణమూర్తి అన్నారు.శాయంపేట మండలంలోని నిరుపేదలకు అర్హులైన బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఇందిరమ్మ సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేతృతంలో ప్రభుత్వం సమగ్ర కుల గణన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.సర్వే కోసం వచ్చే అధికారులకు ఆధార్, రేషన్ కార్డు లతోపాటు భూమి వివరాలు తదితర అంశాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని అందించి వారికి సహకరించరని ఆయన అన్నారు.

# వృత్తి ట్రాఫిక్ పోలీస్ ..ప్రవృత్తి ఫోటోగ్రాఫర్ డ్యూటీలను మరచి చలాన్లకే పరిమితమైన ట్రాఫిక్ పోలీసులు

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ వెళ్లి రోడ్ లో ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ డ్యూటీ ని మరిచి చలాన్ల కోసం ఎగబడుతూ వాహనదారుల వాహనాలను ఫోటోలు తీయడంపైనే దృష్టి సారించాడు ఈ ప్రాంతంలో రద్దీ ఎక్కువగా ఉండి అదాలత్ జంక్షన్ నుండి సర్కిల్ గెస్ట్ హౌస్ సుబేదారి కలెక్టర్ ఆఫీస్ నుండి సర్కిల్ గెస్ట్ హౌస్ ఎన్జీవోస్ కాలనీ వెళ్లే జంక్షన్ కావడంతో ఎప్పుడు రద్దీగా ఉండటంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ సులభంగా డ్యూటీని మరచి ఫోటోలు తీస్తూ చలాన్ల పేర్లతో వాహనదారుల యొక్క జేబుకు చిల్లుపడేలా చేస్తూ ఫోటోలు తీయడం మీదనే దృష్టి సారిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు




# నేడు దిశ కమిటీ సమావేశంహనుమకొండ

బ్యూరో: ప్రభాతవార్త

జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జరగనుంది. పార్లమెంట్ సభ్యులు, వరంగల్ గారు భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ గారి మార్గదర్శకాల ప్రకారం “జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ “ దిశ“ సమావేశం బుధవారం రోజున ఉదయం 11.30 లకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం (ఐ డి ఓ సి)హనుమకొండ యందు నిర్వహించబడుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతి నివేదికలను ఈ సమావేశంలో సమీక్షించనున్నారు

# కేంద్ర మంత్రుల పర్యటనకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలి

భారత ప్రభుత్వ విద్యాశాఖ, బొగ్గు గనుల శాఖ మంత్రుల పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి

.వైటిసి కేంద్రాన్ని పరిశీలించిన.. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా ప్రభాత వార్త,** మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి, ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం (డిఎజెజియుఎ)లో భాగంగా తేది.15.11.2024న రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు, గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు బిర్సా ముండా జయంతి ఉత్సవాలలో పాల్గొనడానికి ములుగు మండలం లోని జాకరం శీలీదిగిగే, గ్రిడి (ట్రాన్సిట్ క్యాంపస్)లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భారత ప్రభుత్వ బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తో పాటు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారని, ఈ సందర్భంగా జాకారం శీలీదిగిగే, గ్రిడి లో రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలకు, కేంద్ర మంత్రుల రాక, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి తో కలసి ములుగు మండలం లోని జాకరం శీలీదిగిగే, గ్రిడి (ట్రాన్సిట్ క్యాంపస్)ను సందర్శించి అధికారులకు దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమము లో ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్రాజ్, ఏ టి డి ఓ దేశిరం, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, పోలీసు అధికాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుగంధ పంటల సాగుకు సాయం అందేలా చూడండి

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని కోరిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ సభ్యులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి.

*మంగపేట నవంబర్12, ప్రభాతవార్త*

రైతులు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేస్తున్న ప్రధాన వాణిజ్య సుగంధ పంట మిర్చి సాగు రైతులకు నష్టాలను మిగులుస్తోందని మిర్చి రైతులను ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వివిధ పథకాల కింద నిధులు మంజూరు అయ్యేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మంగళవారం కోరారు. ఆయన హైదరాబాద్ రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి సుగంధ ద్రవ్యాల పుస్తకాన్ని సాంబశివరెడ్డి గవర్నర్ కి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ అందజేసిన నివేదిక ఆధారంగా ఎమ్మెస్ స్వామినాథన్ కమిటీ సూచనలను సైతం పరిగణలోకి తీసుకొని నిధులు మంజూరు కి చొరవ తీసుకోవాలని గవర్నర్ కి సాంబశివరెడ్డి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు కులవృత్తులు గ్రామీణ లఘు పరిశ్రమలను ప్రోత్సహించేందుకు క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమాలతో పాటు స్ఫూర్తి పథకానికి కేంద్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేలా చూడాలని గవర్నర్ ని కోరారు ఆత్మ నిర్భర్ భారత్ పథకం ద్వారా



పల్లెల్లో కుటీర పరిశ్రమలను పెద్ద ఎత్తున నెలకొల్పాలని సాంబశివరెడ్డి విజ్ఞప్తి చేశారు అనంతరం వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ సమస్యలపై లేఖలను అయన గవర్నర్ కి అందజేశారు సమస్యలు విన్న గవర్నర్ వర్మ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కామర్స్ మరియు ఇండస్ట్రీ శాఖతో మాట్లాడి నిధులు సాధించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జాతీయ సుగంధ ద్రవ్యాల అభివృద్ధి సంస్థ స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఆర్ డాక్టర్ గాది లింగప్ప ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్ పై దాడి అమానుషం

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు

టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య



**ములుగు, నవంబర్ 12, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కొంత మంది రైతుల పేరుతో దాడి చేయడం దారుణమని టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్య లాల్ నాయక్ లు అన్నారు. అలాగే కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని సైతం వారు ఖండించారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ పై, వెంకట్ రెడ్డి లపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని అధికారులపై దాడులు చేయడం సరైంది కాదని, ముసుముందు ఇలాంటి సంఘటనలు పునరావృతి కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పోలు రాజు, మేడి చైతన్యలు ప్రభుత్వాన్ని కోరారు.

## కలెక్టర్,అధికారులపై దాడి అమానుషం..

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాల న్నఅదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** వికారాబాద్ జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టర్, అధికారులపై కొంతమంది వ్యక్తులు దాడి చేయడం అమానుషమని, దాడి చేసిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) సి.హెచ్. మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములను సేకరించడానికి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం కలెక్టర్, మరికొందరు అధికారులు వెళ్లిన క్రమంలో కొంతమంది వ్యక్తులు ముందుగానే వేసుకున్న ప్లాన్ ప్రకారం దాడి చేయడం హేయమైన చర్య అని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దాడిని ఖండిస్తూ ములుగు జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహించడం జరిగిందని, అధికారులపై అరాచకారంగా ఎక్కడ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులపై దాడి చేయడమే కాకుండా వాహనాలను ధ్వంసం చేయడం బాధాకరమని, ఏకంగా కలెక్టర్ పైన దాడి చేయడం తాను ఎన్నడూ చూడలేదని మహేందర్ జి ఆవేదన వ్యక్తం చేశారు.

# ములుగు వార్త

## మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేని

జిల్లా మైనార్టీ అధికారి రవీందర్ రెడ్డి




**ములుగు, నవంబర్ 12, ప్రభాతవార్త :** భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి, భారత రత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివని ములుగు జిల్లా మైనార్టీ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని దేవగిరిపట్నంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు ప్రిన్సిపాల్ వై. శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడానికి మౌలానా అబుల్ కలాం ఎనలేని కృషి చేశారన్నారు. మైనార్టీల విద్యాభివృద్ధికి అబుల్ కలాం తోడ్పడ్డారని, దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టతకు ఆయన చేసిన కృషి శ్లాఘనీయమని ఆయన తెలిపారు. విద్యార్థులు మౌలానా అబుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై. శ్రీలత, ఉపాధ్యాయినీలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకం

...జె.సి.బి. సీజ్ 50 వేల రూపాయలు జరిమానా




**...ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం లో ప్రభుత్వ భూములు లలో ఎటువంటి అనుమతులు లేకుండా జెసిబి ద్వారా గ్రావెల్ తరలిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి , దీనికి స్పందించిన వెంకటాపురం తహసీల్దార్ లక్ష్మి రాజయ్య జెసిబి ని సీజ్ చేశారు. ఈ నెల ఏడో తేదీన చొక్కాల ప్రాంతంలో ప్రభుత్వ భూములు లలో అక్రమంగా గ్రావెల్ తీస్తున్న విషయాన్ని తెలుసుకొని దాడులు నిర్వహించి, జెసిబి ని సీజ్ చేశారు. ఈ విషయం పైన మైన్స్ జియాలజీ శాఖకు నివేదిక పంపించినట్లు తహసీల్దార్ లక్ష్మి రాజయ్య తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ శాఖ ఆదేశాల మేరకు ములుగు జిల్లా గనుల శాఖ జెసిపి యజమాని కి, కాంట్రాక్టర్ కు 50 వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలియజేసారు. మంగళవారం జెసిబి యజమాని, కాంట్రాక్టర్ చలానా ద్వారా జరిమానా చెల్లించారు. సీజ్ చేసిన జెసిబి ని మంగళవారం తాసిల్దార్ లక్ష్మీరాజయ్య విడుదల చేశారు. మండల తాసిల్దార్ లక్ష్మీరాజయ్య మాట్లాడుతూ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములలో అక్రమంగా గ్రావెల్, మట్టి ఇతర ఖనిజాలను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలా చేస్తే ఆయా యంత్రాలను లారీలను , ట్రాక్టర్లను, సీజ్ చేయటం జరుగుతుందని , ఈ సందర్భంగా తాసిల్దార్ లక్ష్మీరాజయ్య మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# కాటాపురం ఆరోగ్యకేంద్రం సేవలు బేష్

సిబ్బంది సైతం నిత్యం సవలందిండం అభినందనీయం

మా డాక్టర్ సార్ దేవుడిలా ప్రాణాలు కాపాడుతున్నారు

ఆరోగ్య కేంద్ర సేవలను అభినందించిన డిఎం అండ్ హెచ్‌వో

ప్రతి కుటుంబం జ్ఞాపకాలలో డాక్టర్ సేవలుంటాయి

**తాడ్వాయి,నవంబర్ 12, ప్రభాతవార్త:** ఎంత డాక్టర్ అయినా కొందరు పట్టీ పట్టనట్లు ఉంటారు. కానీ కాటాపురం ఆస్పత్రి వైద్యులు మాత్రం ప్రజలకు సేవలదించడమే భాగ్యంగా భావిస్తారు. ఎలాంటి వ్యాధి సోకినా తమదైన శైలిలో వద్యెం అందించి వ్యాధులు తగ్గే విధంగా సేవలందిస్తారు. మండలంలోని కాటాపురం ఆరోగ్య కేంద్రానికి ప్రతి రోజు ఇసుక పోస్తే రాలని విధంగా రోగులు వస్తున్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే వైద్యం చేయించుకుంటారు. డాక్టర్‌పై ప్రజలకు అపారమైన నమ్మకం ఉంది. జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో గోపాలరావు తో పాటు జిల్లా అధికారులు ఈ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. వైద్యం పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలగురించి అడగగా మా డాక్టర్ దేవుడిలా ప్రాణాలు కాపాడుతున్నారు. ఎంత శ్రమైనప్పటికీ.హాలులో రోగులు కిటకిటలాడుతున్నప్పటి వైద్యం చేయనిదే బయటకు వెళ్లరని రోగులు డిఎంఅండ్‌హెచ్‌వోకు తెలిపారు. ఆయన అసంతరం మందుల గదిని, రక్త పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం డైనింగ్ హాలులో సమావేశం నిర్వహించారు. పేషెంట్లను అడిగి తెలుసుకోగా డాక్టర్ అదించే సేవలతోనే వ్యాధుల నుండి పేదల ప్రాణాలు



కాపాడుతున్నారని చెప్పడం అభినందనీయంగా ఉందని డిఎంఅండ్ హెచ్‌వో అన్నారు. అదే విధ:గా సిబ్బంది కూడా రోగులకు సేవలందించడంతో మంచి పేరుందన్నారు. ఆరోగ్య కేంద్రం సేవలను మెచ్చుకొని అభినందించారు. దీనిని బట్టి చూస్తే గ్రామాలలో ప్రతి కుటుంబం జ్ఞాపకాలోక్ల ఈ ఆస్పత్రి సేవలు మెదులుతున్నాయని తెలుస్తుందన్నారు. ఆస్పత్రికి ప్రజలకు ఇంతటి పేరు ప్రతిష్టలు ఉండటం ఆశ్చర్యంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డా. శ్రీకాంత్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్, ఆరోగ్య విస్తరణ అధికారి సమ్మయ్య, పబ్లిక్ హెల్త్ వర్కర్ రాంబాయి, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్సు సంతోషి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలి

163 వ జాతీయ రహదారిపై ర్యాలీ.

సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా.

**గోవిందరావుపేట,ప్రభాతవార్త నవంబర్ ,12:** మండలం లోని నిరు పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొదిల్ల చిట్టిబాబు, గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నినాదాలు చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 500 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి, తాహసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు ఇల్లు ఇంటి స్థలాలు కావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు చిట్టిబాబు లు మాట్లాడుతూ,మండలంలోని పసర సుందరయ్య నగర్ 109 సర్వే నెంబర్లు లో 500 మంది నిరుపేదలు ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా ఇందిరమ్మ గృహం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 109ఈ/అ సర్వే నెంబర్ పుల్యాల వసంత పేరుతో ఇచ్చిన అక్రమ పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు ఉన్న కలెక్టర్ ఐటీడీఏ పీవో ప్రభుత్వ భూమి అని నిర్ధారించాలని తెలిపారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో దయ్యాలవాగు పరిసర ప్రాంతాల్లో




ఉన్నటువంటి వారికి ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద ఇల్లు కట్టించి ప్రత్యేక కాలనీ నిర్మించి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ప్రాజెక్టు నగర్ వరద ముంపుకు గురవుతుందని అక్కడి ప్రజలకి ప్రభుత్వం సురక్షితమైన ప్రాంతంలో ప్రత్యేక కాలనీ నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ సతీష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ,అంబాల మురళి, గొంది రాజేష్ ,గుండు రామస్వామి, కడారి నాగరాజు, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, గోపిశెట్టి ఐలయ్య, కృష్ణారావు ,అరుణ్, జీవన్, వల్లపు రాజు, మంచోజు బ్రహ్మాచారి, సంకినేని రాజేశ్వరి, సువర్ణ ,శారద ,సరిత, సమ్మక్క, రాజు, రాంబాబు ,సరిత సులోచన, ఆంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై ఉరి పెట్టుకుని యువకుడు మృతి

మన్యంలో ఏరులై పారుతున్న మద్యం..మద్యం మత్తులో చిన్నాభిన్నం అవుతున్న ఏజెన్సీ గ్రామాలు..

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాత వార్త,**ఆదివాసుల అభివృద్ధికి కోట్లు రూపాయల నిధులు కుమ్మరిస్తున్నామని చెప్పే ఐటీడీఏ అధికార యంత్రాంగం ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన సందర్భం ఇది. ఆదివాసుల అభివృద్ధి పేరుతో నిధులు ఖర్చు పెడుతున్నామని చెప్పి ప్రతి ఒక్క రూపాయి లో 75 పైసలు పైగా అధికారులు,బినామీ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిధులు కాజేస్తున్నారని ఆదివాసి సమాజం కోడై కూస్తోంది.ఐటీడీఏ లో కొలువు చేసే అధికారులలో అత్యధిక శాతం ఆదివాసుల నిధులు దిగమింగుతూ గిరిబిడ్డల అభివృద్ధికి గుది బండలా తయారయ్యారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తూ ఉన్నాయి. అడవి బిడ్డల సర్వతో ముఖాభివృద్ధికి పాట పడాల్సిన సమగ్ర సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సతికిలా పడిపోయింది.ఆదిమ తెగల అభివృద్ధికి అతి పెద్ద ఆటంకంగా మారిన మద్యం, నాటుసారా అరికట్టడంలో సంబంధిత అధికారులతో మాట్లాడి అరికట్టాల్సిన అవసరం గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి పైన ఉందంటూ మేధావులు, ప్రగతి శీల ప్రజా సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పూనెం రంజిత్ లాంటి గిరిజన యువకులు వ్యసనాలకు బానిస అయి రోజుకొక్కరు బలి అయి పోతున్నారు.వెంకటాపురం మండలం బీసీ మర్రిగూడెం గ్రామానికి చెందిన మృతుడైన పూనెం రంజిత్ తండ్రి పేరు లేటు మల్లయ్య. 26 సంవత్సరాలు కలిగిన యువకుడు గత కొన్ని రోజులుగా మధ్యానికి బానిసై నిత్యం మద్యం త్రాగి ఇంటికి వస్తూ కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడని కుటుంబ సభ్యులు చెప్తున్నారు.ఈ క్రమంలోనే సోమవారం రాత్రి పది గంటల ముప్పై నిమిషాల సమయంలో మద్యం త్రాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడినట్లు భార్య చెప్తోంది. ఈ క్రమంలో భార్య అతడితో మద్యం తాగవద్దని చెప్పినందుకు మనస్థాపం చెందినాడని, భార్య ఇంటి వద్ద లేని సమయంలో తాగిన మైకంలో ఇంట్లోని దూలానికి చీరతో ఉరి పెట్టుకుని చనిపోయినాడు అని మృతుని తల్లి అయిన పూనెం సత్యవతి పోలీసులకు తెలిపారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలుస్తోంది.మన్యంలో మద్యం ఏరులై పారుతున్నా పట్టింపేది...?సీపీఐ జిల్లా కార్యదర్శి నాయకులు తోట మల్లిఖార్జున్ రావు....మన్యం లో మంచి నీళ్లు దొరకడం లేదు గాని మద్యం నాటుసారా మాత్రం ఏరులై పారుతొంది . మద్యం మత్తులో ఎంతో మంది ఆత్మ హత్యలు చేసుకుంటూ ప్రాణాలు కోల్పోతున్నారు. పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అతి పిన్న వయసులో ఆడపిల్లలు విడో పెన్షన్స్ తీసుకుంటున్నారు. మద్యం త్రాగించి భర్తల ప్రాణాలు తీసి, చంపినోడే సంతాప సభ పెట్టినట్టు విడో పెన్షన్ ప్రభుత్వాలు ఇవ్వడం సిగ్గు చేటు. మద్యం పైన వచ్చే ఆదాయం తో ప్రభుత్వాన్ని నడిపించాలి అనుకోవడం ప్రభుత్వాల మూర్ఖత్వానికి నిదర్శం. మద్యానికి బానిస అయి తమ కుటుంబాలు చిన్నాభినం చేసుకుంటున్నారు. ఎస్సి, ఎస్టీలు, బీసీ లు మద్యం భారినపడి చనిపోతున్నారు. సంబంధిత ఎక్సైజ్ శాఖను వెంకటాపురం నుండి ఏటూరునాగారం తరలించడంతో బెల్ట్ షాప్స్, కల్తీ నాటు సారా తయారీ వెంకటాపురం,వాజేడు మండలాల్లో యధేచ్ఛగా కొనసాగుతోంది. దీన్ని పై అధికారులు దృష్టి పెట్టి అరికట్టాలి.

ఏటూర్‌నాగారం వార్త

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

వెంకటాపురం అర్బన్,ప్రభాతవార్త :





ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం శివారు బీ.సీ మర్రిగూడెం గ్రామానికి చెందిన పూనెం రంజిత్ (26) అనే వ్యక్తి ఉరి వేసుకుని మరణించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ మేరకు కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ... గత కొంతకాలంగా మద్యానికి బానిసై నిత్యం తాగి ఇంటికి వస్తూ, కుటుంబ సభ్యులతో గొడవపడే వాడని, ఈ క్రమంలోనే సోమవారం రోజున రాత్రి 10:30 గంటల సమయంలో తాగి ఇంటికి వచ్చి గొడవ పడుతుండగా, మద్యం తాగవద్దని, కుటుంబాన్ని ఎలా పోషించు కుంటామని చెప్పినందుకు, మనస్థాపంచెంది, ఇంటి వద్ద ఎవ్వరూ లేని సమయం లో తాగిన మైకంలో ఇంట్లోని దూలానికి చీరతో ఉరి పెట్టుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి అయిన పూనెం సత్యవతి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటాపురం ఎస్సై కే.తిరుపతిరావు మీడియాకు తెలిపారు.

# ఎన్యుమరేటర్లకు పని భారం తగ్గించాలి

సర్వే చేసిన కుటుంబాల ఆధారంగా రెమ్యునరేషన్ ఇవ్వాలి

**ఏటూర్‌నాగారం, నవంబర్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం





ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ఎన్యుమరేటర్లుగా నియమింప బడిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని, సర్వే చేసిన కుటుంబాల ఆధారంగా రెమ్యునరేషన్‌ను ఇవ్వాలని టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు పోడెం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఎన్యుమరేటర్లుగా నియమింపబడిన నియమింపబడిన ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులకు సర్వే బాధ్యత అప్పగించడం జరిగిందని కొంత మందే కావడం వల్ల సర్వేలో పని భారం పెరిగిందని, మరి కొంతమందిని నియమించి పని భారం తగ్గించాలని కోరారు. ఎన్యుమరేటర్‌కు 100 లోపు కుటుంబాలను అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఒక్క ఎన్యుమరేటర్‌కు 150 , 175, 180 మరియు 200 కుటుంబాల వరకు కేటాయించడంతో తలకు మించిన భారమైందని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఎన్యుమనరేటర్ల సంఖ్య పెంచాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవరెడ్డిలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే సరే సమయంలో ఉద్యోగులకు ప్రజలు సహకరించాలని కోరుతున్నారు.

# జర్నలిస్టులకు మొండిచేయి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు మొండిచేయి చూపడం అన్యాయమని మళ్లీ గెలిస్తేనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనడం దారుణమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కేటాయించిన ఇండ్ల స్థలాలనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసిన జర్నలిస్టులకు నిరాశే మిగిలింది. రెండో సారి అధికారంలోకి వస్తేనే ఇస్తామనడం హాస్యాస్పదమన్నారు. నర్సంపేటలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరి చేసినప్పటికి నేటికి ఇవ్వక పోవడం విడ్డూరమన్నారు. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో అన్ని మండలాల విలేకరులకు కేటాయించి, ఇండ్లు మంజూరి చేసి రూ.7కోట్ల 50లక్షలు నిధులతో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేశామన్నారు. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపడం సరికాదన్నారు. జర్నలిస్టులకు ప్రజలకు ప్రభుత్వాలకు ఒక వారధిలా పనిచేస్తారని వారి పట్ల రాజకీయ కుట్ర చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్లు మంజూరి చేయాలన్నారు. గతంలో ఆరు మండలాలకు సంబంధించి భూమి కేటాయించిన స్థలాలకు కలెక్టర్ ప్రొసిడింగ్ కాపీలు కూడా తమ వద్ద ఉన్నాయన్నారు.



## రాష్ట్రస్థాయి ఓరుగల్లు బాల ఉత్సవాల పోటీల్లో మదర్స్‌ల్యాండ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి ఓరుగల్లు బాల ఉత్సవాల పోటీల్లో మదర్స్ ల్యాండ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబర్చారు. ఆదివారం నర్సంపేటలోని మహేశ్వరం గ్రామం స్టార్ ఆర్ట్స్ అకాడమీ సందీప్ మాస్టర్ ఆధ్వర్యంలో గీతాంజలి గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ హైస్కూల్లో రాష్ట్రస్థాయి స్టార్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓరుగల్లు బాల ఉత్సవ్ పోటీల్లో క్లాసికల్ వెస్టన్ ఫోక్ మాస్ నాలుగు అంశాలలో భాగంగా పట్టణానికి చెందిన మదర్స్ ల్యాండ్ హైస్కూల్ పి.రితేష్ చంద్ర గ్రూప్ మరియు శ్రీకాంత్, కౌసిక్, శశికుమార్, నిశాంత్, అవినాష్, శశివర్ధన్, మణికంఠ, రాజ్‌కుమార్, మనీచంద్ర, కె రిత్విక్ చంద్ర, విగ్నేశ్వర చారి గూగుల్ వెంకటేష్ విద్యార్థులు వెస్టన్ డాన్స్ ప్రదర్శనలు మొదటి స్థానంలో విజేతలుగా నిలిచినారు. విజేతలుగా మదర్స్ ల్యాండ్ హై స్కూల్ చైర్మన్ పాశికంటి రమేష్ మరియు మదర్స్ లాండ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పాశికంటి నవిత, తెలియజేశారు. రాష్ట్రస్థాయి మొదటి స్థానంలో రాష్ట్రస్థాయి విజేతలను స్కూల్ యాజమాన్యం విద్యార్థినిలను ప్రశంసా పత్రంతో అభినందించారు. అలాగే వీరికి శిక్షణ ఇచ్చిన జానీ మాస్టర్, చిరు మాస్టర్‌లను పాఠశాల చైర్మన్ పాశికంటి రమేష్, ప్రిన్సిపాల్ పాశికంటి నవిత మరియు ఇతర అధ్యాపక బృందం అభినందించారు.



# శీతాకాలంలో జాగ్రత్తగా ఉండాలి

నల్లబెల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

శీతాకాలంలో జాగ్రత్తగా ఉండాలని పగటి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి తీవ్రత పెరిగి అనేక రకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉన్నందున చిన్నపిల్లలు, వృద్దులు, ఆస్తమా, వ్యాధిగ్రస్తులు, వైద్య సిబ్బంది సూచనలను తూచా తప్పకుండా పాటించి ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి డా.పి.రవీందర్ అన్నారు. మంగళవారం మండల ప్రజలకు ఆయన శీతాకలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా వృద్దులు, చిన్న పిల్లలు, ఆస్తమా వ్యాధి గ్రస్తులు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం ఐదు గంటల తర్వాత బయటకు వెళ్లకూడదు. సాధ్యమైనంతవరకు చలికోటు(సెటర్) ధరించి ఆరు బయటకు వెళ్లాలి. శీతల పానియాలు, చల్లటి ఆహార పదార్థాలు, తీసుకోకూడదు. వేడిపానియాలు, ఎప్పటికప్పుడు తయారు చేసుకున్న వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి. ఎలాంటి అనారోగ్య పరిస్థితులు తలెత్తినా వెంటనే ప్రభుత్వ వైద్యులను సంప్రదించడంతో పాటు ఆస్తమా వ్యాది గ్రస్తులు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు, సూచనలు పాటించి తగు చికిత్స తీసుకోవాలని, ప్రభుత్వ వైద్య శాలలో అవసరమైన ఔషదాలు, అందుబాటులో ఉండడంతో పాటు, వైద్యాధికారులు అందుబాటులో ఉంటారు. ఎప్పటికప్పుడు వైద్యులు, వైద్య సిబ్బంది సలహాలు, పాటించి శీతాకాలంలో మండల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# కేంద్రప్రభుత్వం పత్తిని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం పత్తి సిసిఐ ద్వారా ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీఓకి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి వేసిన రైతులకు కన్నీళ్లు, కడగండ్లు తప్పడం లేదన్నారు. అనేక వీడపీడనం నుండి రైతు పత్తి పంటను రక్షించుకున్నప్పటికీ ఒక ఎకరాకు కనీసం నాలుగు నుండి ఆరు క్వింటాలు దిగుబడి మాత్రమే వస్తుందన్నారు. దీనికి మార్కెట్ పత్తిని సీపీఐకి అమ్ముదామంటే అనేక షరతులు విధించి ఆంక్షలు మూలంగా మధ్య దళారుల దోపిడీకి గురికావాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. పత్తి రైతుల పెట్టుబడి, ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో రైతులు దివాలా తీస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం షరతులు లేకుండా పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ విత్తనాల రేటు గతం కంటే విపరీతంగా కంపెనిలకు పెంచుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది కానీ రైతుకు మద్దతు ధర ప్రకటించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతే రాజు అంటున్న ప్రభుత్వాలు స్వామినాథ్ కమిషన్ కమిటీ సిఫారసులను అమలు చేయకుండా దళారులకు కొమ్ముకాస్తున్న వైఖరిని విడనాడాలన్నారు. అలాగే వరి ధన్యం కొనుగోలు విషయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సన్న ధాన్యానికి ఇస్తానన్న బోనస్ ఇవ్వనందున రైస్ మిల్లర్లు రైతుల నుండి తమ ఇష్టానుసారంగా కొనుగోలు చేస్తూ రైతులను నిలువుదోపిడి చేయడం జరుగుతుందన్నారు. అనేక కుంటి సాకులతో బస్తాకు రెండు నుంచి మూడు కేజీల తరుగును తీస్తూ మిల్లర్లు స్వేచ్ఛగా దోపిడి చేయడం జరుగుతుందని కావున వెంటనే ప్రభుత్వాలు స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా సీపీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమారస్వామి, గొర్రె మొగిలి, కదారి సురేష్, సుక్క వీరన్న, అజ్మీర శ్రీరామ్, వీరన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త

ఉన్నతాధికారుల పై జరిగిన దాడిని నిరసిస్తూ రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కొడంగల్‌లో వికారాబాద్ జిల్లా లగచెర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక జైన్, స్పెషల్ ఆఫీసర్, వెంకట్ రెడ్డి, తాసీల్దార్ పై దాడి జరిగిన విషయం తెలిసిందే ఈ దాడిని తీవ్రంగా



ఖండిస్తూ రెవిన్యూ కార్యాలయము ఆవరణలో తాహశీల్దార్ పి.ఎస్.ఫణి కుమార్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఒక జిల్లా కలెక్టర్ స్థాయి అధికారికే భద్రత లేని పరిస్థితి నెలకొంది అంటే చిన్న స్థాయి ఉద్యోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిటి గూడూరు రజిని, సీనియర్ సహాయకులు కొండమల్ల రవి, మండల గిర్దావర్ మహమ్మద్ రషీద్, అదనపు గిర్దావర్ భూక్య మమత, జూనియర్ సహాయకులు మహమ్మద్ అంజద్ ఖాన్, ద్యాగల రాజు, కోరే శోభారాణి, రికార్డు సహాయకులు చాగంటి శివకోటి, పడిదం శ్రీనివాస్, చైర్మెన్ మెర్గు మొగిలి, ఆఫీసు సబ్ ఆర్డినేట్ ద్యాగల నర్సయ్య, టైపిస్టులు స్మార్ట్, క్రాంతి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

## -కలెక్టర్‌ను కలసిన టీజీవో జిల్లా అధ్యక్షుడు రఫి

మహబూబాబాద్,నవంబర్12,ప్రభాతవార్త:

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని టీజీవో జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫి కోరారు. ఇటీవల నూతనంగా టీజీవో నూతన కార్యవర్గం ఎన్నికైందన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉద్యోగ సంఘం నాయకులతో కలసి మంగళవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహ్మద్ రఫి మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని జిల్లాలోని అన్ని విభాగాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

**-జిల్లా ఎస్పిని కలసిన టిజీవో జిల్లా బాధ్యులు:**

ఇటీవల నూతనంగా ఎన్నికైన టీజీవో సంఘం బాధ్యులు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్ టోప్పో ను మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి శాలువాతో



సత్కరించారు.

అదేవిధంగా జిల్లా అటవీశాఖ అధికారి బత్తుల విశాల్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి జి.మురళీధర్, జిల్లా ట్రెజరి అధికారి సత్యనారాయణ, జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, రెవెన్యూ అధికారిణి కృష్ణవేణిలను మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా కార్యదర్శి కొప్పు ప్రసాద్, ఉపాధ్యక్షులు సురేష్, హరిప్రసాద్, రాజశేఖర్, డాక్టర్ నరేష్, సదానందం, సోమ్లు, పి.రాజేంద్రప్రసాద్, గణేష్, ఈసి మెంబర్లు శ్రీనివాస్, అప్సర్‌పాషా, మీర్జాబేగ్, వీరన్న, జోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## మేయర్ గుండు సుధారాణి

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో సాధారణ నిధులు, ఫ్లడ్ డ్యామేజ్, గ్రీన్ ఫండ్స్, ఎస్సి సబ్ ప్లాన్ తో పాటు ఇతర నిధుల క్రింద నియోజకవర్గాల వారిగా వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి నగర మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, జిడబ్ల్యూఎంసీ పరిధిలోని వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాలలోని విలీన గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులతో జరిగిన సమావేశంలో కోరిన జంక్షన్ల అభివృద్ధి, స్మశాన వాటికల ఏర్పాటు, రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం తదితర అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించి ప్రాధాన్యత క్రమంలో ఆయా అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయ్యి పనులు ప్రారంభించని గుత్తేదారులను తొలగించి ఇతర కాంట్రాక్టర్లతో పనులు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఏం హెచ్ ఓ డా. రాజారెడ్డి ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈలు శ్రీనివాస్ మహేందర్ డి ఈ లు ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.






# కుల గణన సర్వేతో పాటు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం చారిత్రాత్మకం

### -తెలంగాణ బీసీ ఐక్యవేదిక

### రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ అంజన్‌రావు

*సంగెం, నవంబర్ 12, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో పాటు సమగ్ర కుటుంబ పాలన సర్వే చేపట్టడము చారిత్రాత్మకమైన ఘట్టం అని తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు కితాబు ఇచ్చారు. ఇటీవల ఈ నెల 9వ తారీఖు నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ కుల గణన సర్వేలో భాగంగా మంగళవారం రోజున సంగెం మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సంగెం మండలంలో నిర్వహిస్తున్న సర్వే పై సోమిడి అంజన్ రావు పర్యవేక్షించారు. మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేలో ఆయన స్వచ్ఛంధంగా పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా అంజన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన కుటుంబ సమగ్ర కుల గణన పై రాష్ట్ర గ్రామీణ జిల్లా ప్రాంతాల ప్రజలు స్వాగతిస్తున్నారని వారి యొక్క కుటుంబ సమాచారం ఎలాంటి అపోహలు అనుమానాలకు తావులేకుండా నిర్భయంగా సంక్లుప్తంగా వివరిస్తున్నారని ఆయన తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ప్రకారమే రాష్ట్రంలో కుల గణన చేపట్టి దానితో పాటు కుటుంబ సమగ్ర సర్వే చేపట్టడం గర్వానీయమని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో 50శాతం పైగా ఉన్న బీసీ కులాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగంలో వెనుకబడిన వర్గాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణనకు శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఉద్యమం నుండి పురుడు పోసుకొని పుట్టిన ఒక ఉద్యమ సమూహం అని ఈ సమూహం అంటేనే కాంగ్రెస్ అని కాంగ్రెస్‌కి ప్రత్యేకించి ఒక పార్టీ పేరు అనేది కాదు అని ఒక భారత బహిబలి సమూహం లాంటిదే కాంగ్రెస్ అనే నామకరణంతో ఉద్యమించి పార్టీ అని ఆయన అన్నారు. ఈ సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఎందురో వస్తారని ఎందరో పోతారని సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీకి తరుగు ఉండదని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుల మతాలు జాతి లేని బహుజనుల పార్టీ అని దీనినే ఒక సమూహం అంటారని ఈ సమూహమే కాంగ్రెస్ అని ఆయన మరోసారి ఉద్ఘటించారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ కుటుంబ పాలనలో భూకబ్జాదారులకు సముచిత న్యాయం కల్పించారని అలాంటి భూకబ్జాదారులే నేటికీ కేసీఆర్ కుటుంబానికి జోకుడు తారజులాగా మారిపోయారని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన హైడ్రా కేవలం హైదరాబాద్‌కే కాకుండా రాష్ట్రమంతా గ్రామ స్థాయి నుండి రాజధాని వరకు అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజనీతిజ్ఞుడిగా ప్రజా సేవలు అందిస్తున్న పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సంపూర్ణ అభివృద్ధి దిశలో ముందుకు తీసుకుపోతున్న ఆదర్శమూర్తులు అని ఆయన కొనియాడారు. సమగ్ర కుటుంబ సర్వేకు స్వాగతిస్తున్న సంగెం మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొనికల మొండయ్య, తీగరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా నాగమురళీ, కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఇటీకాల రాములు, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మాజీ అధ్యక్షుడు నాంపల్లి రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐత కుమార్, మొడెం రాజు, పాల్యా బొద్యాలు, నాంపల్లి రాజుబాబు, దురిశెట్టి కుమార్, మహిళా సీనియర్ నాయకులు తౌట శ్రీదేవి, పోడిశెట్టి పద్మ, గజ్జల యాకలక్ష్మీ తదితర నాయకులు పాల్గొన్నారు.



# రోడ్డుపైనే దాన్యం ఆరబోత

### ప్రతీ సంవత్సరం ఇదే పరిస్థితి

### ప్రమాదాలు జరుగుతున్నా

### చర్యలు చేపట్టని సంబందిత అధికారులు

*నడికూడ, ప్రభాతవార్త:*

వరికోత సీజన్ వచ్చిందంటే వరిదాన్యం రాశుల కుప్పలు రోడ్లపైనే దర్శనమిస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఇదే పరిస్తితి నెలకొంటుంది. ప్రధాన రహదారుల్లో రైతులు తమ దాన్యాన్ని రోడ్డును సగం అక్రమించి దాన్యం ఆరోబోసుకోవడంతో వాహనాలు వెళ్లడానికి ఇక్కట్లు పడుతున్నారు. టూ వీలర్ వాహనాలు అదుపు తప్పి వాహనదారులు కింద పడిపోయి గాయాలపాలవుతున్నారు. రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాల లైటింగ్ ఫోకస్ వలన దాన్యం రాశుల కుప్పలు కనపడక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. అంతే కాకుండా దాన్యం కుప్పలపై కప్పిన పరదాల చుట్టు పెట్టిన రాళ్ళ ప్రమాదాలకు దారి తీస్తున్నాయని వాహనదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా పోలీసు అధికారులు దాన్యాన్ని రోడ్లుపై ఆరోబెయవద్దని రైతులను విన్నవించుకున్నప్పటికీ రైతులకు ఎక్కడా వీలు లేకపోవడంతో తప్పనిసరి పరిస్తితుల్లో రోడ్లపైననే దాన్యాన్ని ఆరబోయడం జరుగుతుంది. ప్రతీ సంవత్సరం ఇలాంటి పరిస్థితి ఎదురయి ప్రమాదాల జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు. రోడ్లపై దాన్యం అరబోయండం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు ఏవైనా చర్యలు చేపట్టాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

రైతు కల్లాల నిర్మాణ పథకం ద్వారా ఉపాది హామీ నిదులతో గతంలో రైతులకు వారి భూముల్లో కల్లాల నిర్మాణాలు చేపట్టుకునేందుకు ప్రభుత్వ సహకారం అందించేది. అయితే కల్లాల నిర్మాణ పథకం అములులో ఉన్నదా లేదా అని రైతులకు అవగాహన లేకపోవడంతో ఎక్కడా రైతు కల్లాల నిర్మాణాలు కానరావడం లేదు. ప్రస్తుతం ఆ పథకం అమలులో లేదని అధికారులు తెలుపుతున్నారు.



# ప్రాథమిక ఆరోగ్యము కేంద్రం పై పట్టింపు ఎది

### ఎండ్లు గడిచినా అభ్బివృద్ధి శూన్యం.....

### కనీసం ఒపి లు చూడని వైద్య అధికారులు సిబ్బంది..

### ఆర కోర వసతులతో ఆస్పత్రి మంత్రిపొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోనీ...

### "యాభై" పడకల హస్పత్రిగా తీర్చి దిద్దాలి మండల వాసులు డిమాండ్...

### దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు నిమ్మల మనోహర్..

ప్రభాత వార్త ఎల్క్ తుర్తి

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్నతత మాత్రమే సేవాలు ఆసుపత్రిలో. పనిసేసే సిబ్బంది సరైన టైమ్ కు రాక పెసెంట్ల పై నిర్లక్ష్యగా వ్యవహరించడం పై నాయకులు తీవ్రంగా మండిపడుచున్నట్లు జిల్లా దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు నిమ్మల మనోహర్ తెలిపారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ. నేషనల్ హైవే లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియడం లేదని అన్నారు అధికారులు సరైన టైమ్ లేక పేషెంట్లు తీవ్ర ఇబ్బందుల పాలు అవు చున్నమని అన్నారు గ్రామ గ్రామాన వైద్య సదుపాయాలు ఉన్నప్పటికీ అధికారులు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో అందులో పని చేసే సిబ్బంది పేర్లు ఉండవు కానీ వారి వారి విధులు తెలియక ఇబ్బందుల పాలు అవుచున్నామని అన్నారు వైద్యుల పేర్లు 5ఏండ్ల కింద పనిచేసిన వైద్య అధికారి పేరు ఉంది కానీ ప్రస్తుత పైద్య సేవాలు అందించే వారి పేర్లు లేకపోవడం గమనార్హం. ప్రధాన రహదారిలో హస్పత్రి కరీంనగర్ వరంగల్ సిద్దిపేట ప్రధాన రహదారిలో నిత్యం మండల కేంద్రములో వాహన సౌకర్యాలు రద్దీగా ఉండే ప్రాంతములో వైద్యసేవలులేక ఔట్ పెసెంట్ల్ కు 24గంటల సర్వీస్ కనీసం 50 పడకల వైద్య సేవలు ఏర్పాటుచేసి ఉండాలని వారు కోరారు మారుమూల ప్రాంతమైన వంగర లో 24గంటల సర్వీస్ ఉన్నప్పటికీ నేషనల్ హైవే లో ఉన్న ఏల్క తుర్తిలో 24 గంటల సర్వీస్ ఎందుకు ఉండకూడదని ప్రజలు త్రీవ్రగా మండి పడ్డారు వెంటనే సంబంధింది త అధికారులు పర్యవేక్షణ చేసి వైద్య సేవలు సరైన పద్ధతిలో అధికారులు నిర్లక్షయ వైఖరి చేయకుండా టైం మెయింటైన్ చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు....కబ్జలో ప్రభుత్వభూమి సిపిఐ నాయకులు పలుమార్లు కబ్జాకు గురైన సంఘటనలో మాట్లడినపప్పటి ఎక్కడి గోంగ్గాలి అక్కడే ఉంది. ప్రాథమిక ఆరోగ్య నికి 2019 దాత అయిన సూరవరం బుచ్చిరెడ్డి రెండు ఎకరాల స్థలాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వగా తెలుగుదేశం పార్టీ అప్పటి మంత్రి అయిన ఈనుగాల పెద్దిరెడ్డి రాష్ట్ర చక్కర పర్యాటక శాఖ మంత్రి ఆధ్వర్యంలో 2020లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించగా ఆరోగ్య కేంద్రం ఆ యొక్క స్థలం అయినప్పటికీ నాయకులు స్పందించకపోవడం విమర్శకు గురైంది ప్రస్తుతం వైద్య సేవలు అంతంత మాత్రమే ఉండడం బాధాకరమని ప్రజలు నాయకులు అంటున్నారు మంత్రి చొరవ తీసుకోవాలి: మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఎలుకతుర్తి సంబంధించిన ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల సర్వీసును ఏర్పాటు చేసి మండలాన్ని అభివృద్ధి దశలో తీసుకువెళ్లాలని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు మీడియా ద్వార తెలియజేస్తున్నారు మండల కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ కూడలిని సర్కిల్ గా అభివృద్ధి చేసినట్లుగా అంచనాల ప్రకారం ప్రభుత్వ హాస్పిటల్లో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజల యొక్క స్థితిగతులను ఆరోగ్యం పట్ల మెరుగ పర్చే విధానంగా ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. చుట్టూపిచ్చిఒక్కలతో న్నిడ్డిన ఆరోగ్యకేంద్రం... ఆస్పత్రి చుట్టుపరిశుభ్రత లోపించి పిచ్చి మొక్కలతో ఉందని అధికారుల జాప్యం నిర్లక్ష్యానికి నిదర్శనం పరిసర.లే పరిశుభ్రత లోపిస్తే మనిషికి మనుగడ లేదని అపత్రి చుట్టున్న పిచ్చి మొక్కలకు దోమలకు నిలయంగా మారింది అనడానికి సందేహం లేదు....








# యువతను చైతన్యపర్చడంలో సాంస్కృతిక కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

*జనగామ టౌన్, నవంబరు 12 ప్రభాతవార్త :*

మనిషికి హాని కలిగించే డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాల జోలికి పోకుండా యువకులలో అవగాహన కల్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం అని సామాజిక సేవా సారథి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయనన కన్న పరశురాములు అన్నారు. డ్రగ్స్ మహమ్మారి, సైబర్ నేరాలపై సాంస్కృతిక సారథి కళాకారుల అవగాహన ప్రదర్శనలలో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పల్లవి ఆధ్వర్యంలో మంగళవారం స్థానికప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ పావని అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కన్న పరశురాములు ముఖ్య అతిథిగా పాల్గొని




ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ చదివే వయసు మన భవిస్యత్ జీవితానికి పునాది స్థానమని, ఈ వయసులో మంచి మార్గాన్ని ఎంచుకున్న వారు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పిస్తూ పల్లెల్లో పట్టణాల్లో విస్తరిస్తున్న గంజాయి, తంబాకు, గుట్కా, డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాలని యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని, సైబర్‌క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలని యువతీ యువకులకు తమ ఆట పాటల ప్రదర్శనలతో అలరింపచేశారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం నాయకులు గట్టగల్ల సంజీవ, జనగామ శంకర్, పిన్నింటి రత్నం, బానోతు గణేష్,పన్నీరు శ్రీనివాస్, కారుపోతుల సోమయ్య, కేమిడి కనకరాజు, బీజ్జురి చంద్రశేఖర్, అనపర్తి స్వప్న, లెక్చరర్లు రవిప్రసాద్, వరూధిని తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి

*పాలకుర్తి, నవంబరు 12 ప్రభాతవార్త :*



మండలంలోని బీజేపీ మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన మండల సంస్థాగత ఎన్నికల కార్యశాల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, మండలఎన్నికల ఇన్‌చార్జి క్రియాశీలక సభ్యత్వ కన్వీనర్ దుబ్బ రాజశేఖర్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సభ్యత్వ నమోదుతోపాటు క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియ గురించి వివరించారు. అలాగే ఈనెల 15వ తేదీన జరిగే సంస్థాగత ఎన్నికల విధి విధానాలను శక్తికేంద్రం ఇన్‌చార్జిలు సభ్యత్వ నమోదు ప్రముకులకు వివరించారు. మండలంలో సాధారణ సభ్యత్వ కార్యక్రమం విజయవంతంగా చేసినందుకు మండల కార్యకర్తలకు అభినందనలు తెలియచేశారు. పూర్తిస్థాయి బూత్ కమిటీల ఏర్పాటుకు ఇన్‌చార్జిలను ఏర్పాటు చేశారు. ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి కదుదుల నిరంజన్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కమ్మగాని శ్రీకాంత్, భాగాల నవీన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, తొర్రూరు అర్బన్ అధ్యక్షులు పల్లెకుమార్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఐరనేని రామారావు, జిల్లా ఓబీసీ కార్యదర్శి సమ్మయ్యచారి, మండల ప్రధాన కార్యదర్శిలు మారం రవి, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీను, ఈర్లరాజు, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు లకావత్‌రవి, దళితమోర్చ మండల అధ్యక్షులు కొడిశాల యాదగిరి పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మూరి ప్రశాంత్ జన్మదిన వేడుకలు

*జనగామ టౌన్, నవంబరు 12 ప్రభాతవార్త :*




జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తనయుడు యువనాయకులు కొమ్మూరిప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం జనగామ డీసీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులందరూ కొమ్మూరిప్రశాంత్‌రెడ్డి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో యువత, ప్రజలతో కలిసిపోయిన విధానం, కష్టపడిన తీరును గుర్తుకు చేశారు. రాబోయే రోజుల్లో మంచి నాయకుడిగా ఎదిగి జనగామ ప్రజలకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, మండలపార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, మహిళా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు బడికె ఇందిర కిష్టస్వామి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బొట్ల నరసింహారావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, మేకల సమ్మయ్య, మోటె శ్రీనివాస్, రహమాన్, భాస్కర్, కట్టకృష్ణ, మోర్తాల ప్రభాకర్, ఆముదాల మల్లారెడ్డి, చిక్కుడు వెంకటేశ్, మహ్మద్ ఇస్మాయిల్, జబ్బర్, యాదగిరి, విజయ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్, ప్రభాకర్, రఘు, అరవింద్ పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా లక్షదీపోత్సవం

*బచ్చన్నపేట, నవంబరు 12 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా దేవాలయ కళ్యాణమంటపం ప్రాంగణంలో మేళతాళాల మధ్య భజన సంకీర్తనల మధ్య అత్యంత వైభవోపేతంగా లక్షదీపోత్సవం, అభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అర్చకులు అందచేశారు. అనంతరం లక్షదీపోత్సవంలో పాలకుర్తి మండలం దర్దెపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి సువర్ణ సోమయ్య, ఇమ్మడి ధనప్రియ-కిరణ్‌ల ఆధ్వర్యంలో వేయిమందికి మహా అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్, మత్తగజం నాగరాజు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## బాలికా, శిశు సాధికారతపై అవగాహన

*తరిగొప్పుల, నవంబరు 12 ప్రభాతవార్త :*




స్థానిక జడ్పీ పాఠశాలలో బాలికా శిశు సాధికారత అంశంపై అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐ అబ్బయ్య హాజరై మాట్లాడుతూ పిల్లలందరూ చట్టాలపై అవగాహన కలిగి మంచి నడవడికను కలిగిఉండాలని, ఎలాంటి తప్పులను చేయకుండా చదువు కొనసాగించాలని, షీ టీమన ఆవశ్యత, డయల్ 100లను వినియోగించుకోవాలని, బాలికలు తమకు ఎదురైన సమస్యలను తామే పరిష్కారంచూపే విధంగా ఉండేలా కరాటే ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ ఈ క్లబ్బుల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైర్మన్‌గా ఉపాధ్యాయురాలు గర్ల్ చైల్డ్‌ఫ్రెండ్లి టీచర్‌గా ఉంటారన్నారు. పదినుంచి పన్నెండుమంది బాలికలు సభ్యులుగా ఉంటారని, ఒక వైద్యుడు, మహిళ కానిస్టేబుల్ లేదా షీ టీమ్ ఉంటారని తెలిపారు. ప్రతీ నెల ఒక సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందికర పిల్లల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం, ఇబ్బందికర పరిస్థితులు రాకుండా అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాలికలకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో తరిగొప్పుల ఏఎస్ఐ కాసర్లరాజయ్య, బాలాజీ, సురేష్, ఉపాధ్యాయులు అనిత, మహ్మద్ యూసఫ్, టి.పద్మ, అమర్నాథ్, డి.శ్రీనివాస్, కవిత, అనిత, అజహార్ సుల్తానా, శ్రీనివాస్, సుమలత, రవి, కుమారస్వామి, సంధ్య, జంగబాబు, సురేందర్, కొయ్యడరవి, విక్రాంత్, బాబు పాల్గొన్నారు.

## తహసీల్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన

*పాలకుర్తి, నవంబరు 12 ప్రభాతవార్త :*



వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో జిల్లా ఉన్నతాధికారులపై జరిగిన దాడిని నిరసిస్తూ పాలకుర్తి మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయం ముందు మంగళవారం నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగులు నిరసన వ్యక్తంచేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతిక జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై ప్రజలు దాడిచేయడమే కాకుండా ప్రభుత్వ వాహనాలను ధ్వంసం చేయడంపట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారన పొట్టబత్తుల శ్రీనివాస్, డీటీ వేణు, ఆర్ఐ రాకేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేత

*తరిగొప్పుల, నవంబరు 12 ప్రభాతవార్త :*

ఉమ్మడి మండలాలకు చెందిన లబ్ధిదారులకు లక్షరూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కలను కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురికిరణ్‌కుమార్ నర్మెటమండల పరిధి అమ్మాపురం గ్రామంలో మంగళవారం అందచేశారు. ఈసందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో పలురకాల వ్యాధులతో బాధపడుతుండగా వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు కాగా ఇట్టి విషయాన్ని పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకరావడంతో వెంటనే బాధితులకు లక్షరూపాయల మంజూరు చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన నాగపురి కిరణ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాలనర్సయ్య, బైరగోని సురేందర్, బైరగోని లక్ష్మయ్య, బస్వరెడ్డి, యాదగిరి, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, కరుణాకర్, స్వామి, ఆంజనేయులు రాజిరెడ్డి, సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# గీతాంజలి హై స్కూల్‌లో డాన్స్, పాటలు డ్రాయింగ్ పోటీలు

*నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త*

ఓరుగల్లు బాలోత్సవం 2024 రాష్ట్రస్థాయి డాన్స్ మరియు పాటలు డ్రాయింగ్ పోటీలు గీతాంజలి హైస్కూల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల నుండి అన్ని కళారూపాలలో ప్రదర్శించి కొత్త ఉత్సాహంతో కూచిపూడి భరతనాట్యం వెస్ట్రన్ డాన్స్ మరియు ఫోక్ డ్యాన్సులతో పిల్లలు అద్భుతంగా ఆడి పాడి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి గొప్ప బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత వేములపల్లి సుబ్బారావు మరియు ఈ కార్యక్రమం ఆర్గనైజర్ సందీప్ మాస్టర్ ఆధ్వర్యంలో అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు



మొదటి బహుమతులుగా 5000 ప్రైజ్ మనీని బత్తిని రాజేందర్ పట్టణ అధ్యక్షులు వాళ్ల నాన్న గారి వీరమల్లు జ్ఞాపకార్థం అందించారు. అదేవిధంగా సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మరో ప్రథమ బహుమతి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోకల శ్రీనివాస్ రెడ్డి, అదేవిధంగా మరో ప్రథమ బహుమతి చెన్నూరి కిరణ్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమాన్ని అతిథిగా విచ్చేసినటువంటి నెల్లుట్ల సుమన్ పాటల ద్వారా పిల్లలకు ఉత్తేజాన్ని కల్పించారు. డైరెక్టర్ గిరిగాని రాహుల్ వర్మ, శ్రీరామ్ కిరణ్, ప్రవీణ్, రామకృష్ణ, సురేందర్ మరియు టీచర్స్ మరియు ఎన్‌సిసి స్టూడెంట్స్, ఆర్గనైజింగ్ టీం కొమ్ము శ్రీకాంత్, కొండి రాజేష్, జి పృథ్వీరాజ్, సుమన్, భరద్వాజ్, శివ అందరి సహకారంతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా కూచిపూడి ఫేమ్ కుమార్, పేరు నీ ఫేమ్ క్రాంతి, వెస్ట్రన్ డాన్సర్ కొరియోగ్రాఫర్ క్రాంతి కుమార్, ఫోక్ డాన్స్ మాస్టర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో విజేతలను ప్రకటించారు.

## ఆర్యవైశ్య సంఘంలో సామూహిక శ్రీ రమసాహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు

*నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త*



కార్తీక మాసం పురస్కరించుకొని మంగళవారం ఏకాదశి సందర్భంగా నర్సంపేట ఆర్యవైశ్య సంఘం నందు మండల సంఘం వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీ రమసాహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి వ్రతాన్ని ప్రారంభించారు. పబ్బా రమేష్, తోట బాల భాస్కర్ గుప్తా, వంగిటి గోవర్ధన్, వేముల రాజు, బ్రహ్మణపల్లి సుమన్, అంచూరు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, గర్రెపల్లి శ్రీనివాస్, బాదం విజయ్, శింగిరికొండ రజిని, ఇమ్మడి పద్మ, చంద స్రవంతి మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీ సమ్మేళనం

*నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త*



నర్సంపేటలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరంలో ఏడో తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం నర్సంపేటలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో తోటి మిత్రులతో గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఉపాధ్యాయులు సురేందర్, సాంబయ్య, కమల, సరోజిని దేవి, రెహమాన్, కర్ణకుమారి, రజాక్, పూర్వ విద్యార్థులు ఆగారపు స్వామి, శ్యామ్, కృష్ణ, యాకయ్య, ప్రవీణ్, నగేష్, అశోక్, శ్రీధర్, రవి, రవీందర్, రాజేందర్, శంకర్, యశోద, కవిత, ఉమా, సరిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో గుట్కా పట్టివేత

*నెక్కొండ, నవంబర్ 12, ప్రభాతవార్త*



నెక్కొండలో కర్నాటి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అక్రమంగా గుట్కా ను, తంబాకును నిల్వ చేయగా నమ్మదగిని సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేయగా ఆయన వద్ద నుంచి రూ. 10207 రూపాయల విలువ చేసే గుట్కాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. మహేందర్ తెలిపారు.

## సీపీఐ సెంటర్‌ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

*నెక్కొండ, నవంబర్ 12, ప్రభాతవార్త*



వ్యవసాయ మార్కెట్ కమిటీ,నెక్కొండ నందు గల దేవి ట్రేడర్స్ (దుర్గ కాటన్ ఇండస్ట్రీస్) నందు మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి సీపీఐ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని రైతులందరి పత్తిని కొనుగోలు చేయాలని సీపీఐ వారిని మరియు మిల్లు వారిని కోరారు. ఏదైనా ఇబ్బంది ఉంటే మార్కెట్ కార్యాలయంలో కలవాలని లేదా ఫోన్ ద్వారా కూడా తెలుపగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ అధికారి సుశీల్, మార్కెట్ డైరెక్టర్స్ దొడ్డ విజయ్, మరియు నర్సింహ స్వామి, ఎస్సై మహేందర్, వ్యవసాయ అధికారి నాగరాజు, నెక్కొండ గ్రామ ప్రజల మార్కెట్ సిబ్బంది మరియు జిన్నింగ్ మిల్ యాజమాన్యం వారు ఇతరులు పాల్గొన్నారు.

## ఓజెటీ ట్రైనింగ్ సెంటర్స్ విజిట్ చేసిన నోడల్ అధికారి సాయి శ్రీధర్

*నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు చేస్తున్న ఆన్ జాబ్ ట్రైనింగ్ సెంటర్స్‌ను మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా నోడల్ అధికారి సాయి శ్రీధర్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆన్ జాబ్ ట్రైనింగ్ సెంటర్స్‌ను విజిట్ చేసి నర్సింగ్ ట్రైనింగ్ చేస్తున్న హాస్పిటల్స్ లలిత హాస్పిటల్, అమ్మ హాస్పిటల్, జనని హాస్పిటల్‌లలోని విద్యార్థులతో మాట్లాడి వాళ్ళ ఓజెటి రికార్డ్స్‌ను, అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఒకేషనల్ విద్యార్థులకు ఓజెటి ట్రైనింగ్ అనేది చాలా ఇంపార్టెంట్ అని ప్రతి విద్యార్థి ఓజెటి ట్రైనింగ్‌కు వెళ్లినప్పుడు శ్రద్ధతో నేర్చుకోవాలని నోట్స్ తీసుకువెళ్లి ఇంపార్టెంట్ పాయింట్స్ రాసుకోవాలని ఎవరైతే శ్రద్ధతో క్రమశిక్షణతో నేర్చుకుంటారో వాళ్లకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కొయ్యాడి సనత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సూరయ్య, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శిరీష, సునీత, షారోన్, సంతోష్, రమేష్, ప్రవీణ్ దేవ్ సింగ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

*చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త*



వార్షిక పరీక్షలు రాయబోయే టెన్త్ విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అకాడమిక్ మోనిటరింగ్,ఆఫీసర్ ఉంద్రాతి సుజన్ తేజ అన్నారు. మండలంలోని మోడల్ స్కూల్ కెజిబివి పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో ఉపాధ్యాయుల రెజిస్టర్స్, టీచర్ డైరీలు, విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. న్యాస్ మాక్ టెస్ట్ రిపోర్ట్స్‌ను పరిశీలించి డిసెంబర్‌లో జరిగే న్యాస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్సెస్‌ను విధిగా నిర్వహించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ ఎం.జ్యోతి, ఉపాధ్యాయులు జ్యోతి, పల్లవి, సంధ్యారాణి, దేవిక, తేజస్విని, స్వప్న, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలపై విద్యార్థులకు క్షేత్ర ప్రదర్శన

*చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్లో విద్యార్థులకు వరి పంటలో పంటలపై క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల జీవశాస్త్రం పాఠ్యాంశంలో భాగంగా వరి పంటలో సిలింద్రియాలు బ్యాక్టీరియాల ఉత్పత్తి వరి తెగులు ఎలా సోకుతాయి తదితర అంశాలను ఉపాధ్యాయురాలు కేతిడి గౌతమి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, పిఈటి పొన్నం రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశుసంపదను పెంపొందించుకోవాలి

*దుగ్గొండి, నవంబర్ 12, ప్రభాతవార్త*



రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలని పశు వైద్యాధికారిని శారద అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. అనంతరం 84 పశువులకు వైద్య పరీక్షలు చేశారు. గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు పశువులకు వేశారు. దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు సోమ శేఖర్, బాలాజీ, గోపాల మిత్ర సూపర్వైజర్ జహంగీర్, గోపాల మిత్రులు రాజ్‌కుమార్, ప్రసాద్, అక్బర్, కుమార్, రైతులు పాల్గొన్నారు.

# రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం మొగుళ్లపల్లి మండల పరిధిలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, గోడౌన్‌లో గన్ని సంచులు పరిశీలించారు. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, నీడ కొరకు షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీసీఓ వాలియా నాయక్, తహశీల్దార్ సునీత, తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*

మెరుగైన సేవలు రైతులకు అందించాలన్న సంకల్పంతో టోల్ ఫ్రీ నంబర్ 1912 అన్ని ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రిస్తున్నామని భూపాలపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. మల్హూర్ నాయక్ గారు తెలిపారు . రైతులకు మరింత చేరువలో 1912 టోల్ ఫ్రీ నంబర్ 24/7 అందుబాటులో ఉంటుందని వ్యక్తం చేశారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఈ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు . కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ నంబర్ సేవలు నిర్వహించబడుతున్నాయని అన్నారు . ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు . విద్యుత్ అధికారులు నిర్వహించే " పొలం బాట" కార్యక్రమంలో రైతులకు 1912 టోల్ ఫ్రీ నంబర్ పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు . అలాగే రైతులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అతి జాగ్రత్తగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితి లో కూడా విద్యుత్ సంబంధిత పనులు చేయకూడదని తెలుపుతున్నామని అన్నారు . విద్యుత్ అధికారుల దృష్టి కి తప్పనిసరిగా విద్యుత్ సమస్యలు తీసుకురావాలని కోరారు . రైతు సేవే పరమావధిగా పనిచేస్తున్నామని ఈసందర్భంగా వివరించారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం షి టీం, పోస్టర్లను ఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ.. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త గా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను, విద్యార్థినిలను వేధింపులకు గురిచేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని, ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, మహిళలు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం నంబరు 87126 58162 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, షీటీం ఎస్ఐ ఫజల్ ఖాన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, డబ్ల్యూ పిసి శిరీష కానిస్టేబుల్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేయడం హేయమైన చర్య

**కలెక్టరేట్ పరిపాలన అధికారి కాజా మొహినుద్దీన్**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



వికారాబాద్ జిల్లా లగచర్లలో ఔషధ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మరియు ఇతర అధికారులపై దాడి చేయడం పనికిమాలిన చర్య అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మోహినుద్దీన్ అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం ఐడిఓసి కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్లు కానీ అధికారులు కాని ప్రభుత్వం అమలు చేయనున్న పథకాల విధి, విధానాలు, మార్గదర్శకాల మేరకు పని చేసే ఉద్యోగులు మాత్రమేమని, జనం లేరని ఎక్కడో ఉన్నారని చెప్పే వెళ్లిన కలెక్టర్ మరియు సిబ్బంది పై దాడి చేయడం చాలా చాలా దారుణమన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణానికి ప్రభుత్వం భూ సేకరణ చట్టం ద్వారా ప్రజల నుండి భూములను సేకరణ చేస్తుందని తెలిపారు. ఔషధ పరిశ్రమ ఏర్పాటుకు వెళ్లిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై దాడికి పాల్పడిన వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులకు రక్షణ కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యోగుల సంగం అధ్యక్షుడు రామ్ మోహన్, షఫీ, రజాక్, తహసీల్దార్. మురళి, ఈడిఎం శ్రీకాంత్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు బండారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖ అన్ని విభాగాల సిబ్బంది సమయపాలన పాటించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



వైద్యశాఖ అన్ని విభాగాల సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులతో కలిసి ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన, బయోమెట్రిక్ హాజరు, వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వైద్య సిబ్బంది ప్రతిరోజు తప్పనిసరిగా గూగుల్ టైం పాంప్ ఫోటోలను గ్రూపులో పెట్టాలని, వాటిని పరిశీలన చేస్తామని తెలిపారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని సూచించారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్‌లో నమోదు చేయాలని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. తల్లికి.కడుపుకోత మంచిది కాదని తప్పని సరి పరిస్థితుల్లో మాత్రమే ఆపరేషన్స్ చేయాలన్నారు. ఐఎమ్ఆర్, ఎంఎంఆర్ రేటును తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించేందుకు, క్షయ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్ సి డి, డయాబెటిస్, హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాలియేటివ్ కేర్ లో చికిత్స పొందుతున్న పేషెంట్స్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని సూచించారు. 104, 108 సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేయాలని అన్నారు.ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్, జి జి హెచ్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, మెడికల్ కాలేజ్ సూపరిండెంట్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

*భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త*




బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన అర్బన్ సభ్యత్వ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూతుకు 100 సభ్యత్వాలు తప్పకుండా చేయాలని ప్రతి బూత్ అధ్యక్షులు 100 సభ్యత్వాలు చేయాలని, బూత్ స్థాయి నుండి అర్బన్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి ఏ కమిటీల నైనా బాధ్యత తీసుకోవాలంటే తప్పకుండా 100 సభ్యత్వాలు చేసి క్రియాశీల సభ్యులుగా ఉండాలని కోరారు. అంతేకాకుండా ఈ సభ్యత్వాల ద్వారా రానున్న మున్సిపాలిటీ ఎలక్షన్లకు చాలా చేరువలో ఉన్నామని, ప్రతి ఒక్క ఓటరుకు కలిసే అవకాశం ఉన్నందున ఐక్యమత్యంగా సభ్యత్వాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల రాజేందర్ , బట్టు రవి , తుమ్మేటి రామ్ రెడ్డి , ఉరెటి మునిందర్, దొంగల కుమార్ , మచనవేని రవీందర్ , కరివేద మనోహర్ రెడ్డి , పొన్న శ్రీనివాస్ , వట్టెం తిరుపతి , దూలం మొండయ్య ,సబ్బాని నారాయణ తదితరులు పాల్గొన్నారు

# విద్యుద్ఘాతంతో రైతు మృతి

*దుగ్గొండి, నవంబర్ 12, ప్రభాతవార్త*



విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. మృతుడి కుమారుడు శ్రీకాంత్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.రైతు వరికెల గోవర్ధన్(52) తన వ్యవసాయ భూమిలో యాసంగి పంట కోసం నీళ్లు పెట్టేందుకు వెళ్లాడన్నారు.ఈ క్రమంలో మోటర్ మొరాయించడం జరిగిందన్నారు.ఫీజులు సరి చేస్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానిక ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.మృతునికి భార్య ఉమా ఇద్దరు కుమారులు శ్రీకాంత్, ప్రశాంత్‌లు ఉన్నారు.మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవపంచనామ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఇంటి యాజమాని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

**మృతుని కుటుంబానికి పరామర్శ...:** విద్యుద్ఘాతంతో మృతి చెందిన వరికెల గోవర్ధన్ పార్థీవ దేహానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదర్చారు.ఈ పరామర్శలో నాయకులు ఒలిగే నర్సింగ రావు, రేపూరి వెంకటరెడ్డి, రాజేశ్వర చార్యులు, ద్యాగం శివాజీ, కొత్తకొండ రవివర్మ, సుకినె నాగరాజు, బండారి ప్రకాష్, అమ్ము రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 50కోట్ల హామిపై విచారణ చేపట్టాలి

## -కేటీఆర్ ఆవిష్కరించిన పైలాన్‌కు నల్లవస్త్రం చుట్టి సిపిఐ నిరసన

*మహబూబాబాద్ టౌన్,నవంబర్12,ప్రభాతవార్త:*

గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహబూబాబాద్ మున్సిపాలిటి అభివృద్ధి పనులకు ఇచ్చిన 50కోట్ల హామి, జీవో నెంబర్ 34పై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హాయంలో నాటి మంత్రి కేటీఆర్ ఆవిష్కరించిన పైలాన్‌కు సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం నల్ల వస్త్రం చుట్టి వినూత్నంగా నిరసన చేపట్టి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ మానుకోట



మున్సిపాలిటికి 50కోట్లు ఇస్తామని ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం మభ్యపెట్టిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో మానుకోట అభివృద్ధికి గుండుసున్నా ఇచ్చారన్నారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబాబాద్ మున్సిపాలిటి అభివృద్ధికి నిదులు విడుదల చేయాలని కోరారు. అంతకుముందు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో 18, 27, 29వార్డుల్లో సిపిఐ శ్రేణులు టెండర్లు వేసి నిధులు రాని రోడ్లపై నిరసన, ఆందోళనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, దేశపల్లి నవీన్, వెంకన్న, రవి, శ్రావణ్, రవీందర్, శ్రావణ్, మహ్మద్, అశోక్, ప్రవీణ్, చిరంజీవి, చిదిరాల జ్ఞానేశ్వర్, రాజకుమారి, మంద శంకర్, హర్షవర్ధన్, నాగార్జున, మల్లయ్య, వికాస్, సాయి, భద్రయ్య, పాల్, రవిచంద్రబోస్, సత్యం, వేణు, రాజేష్, లక్ష్మణ్‌పామర్, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంటివో లోన్‌లను సీకేసిసి లోన్‌కి మార్చుటకు రుణాలు మంజూరి చేయాలి

*బయ్యారం,నవంబర్12,ప్రభాతవార్త:*



ఎంటివో లోన్‌లను సికేసిసి లోన్‌కి మార్చుటకు రుణాలు మంజూరి చేయాలని బయ్యారం సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఖమ్మం జిల్లా సెంట్రల్ బ్యాంకులో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్‌రావుని కలసి సంబందిత వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఓవర్ డ్యూ అయినా లోన్లను సికేసిసి లోన్ కిందకు హర్హులైన సభ్యులను మార్చుటకు రుణం మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం బయ్యారం సంఘంలో డైరీలోన్స్ 44మంది రైతులకు 47,31,410/- ఓవర్ డ్యూ అప్పు ఉందని టూ వీలర్ లోన్స్ 94మంది రైతులకు 72,94,157/-ఓవర్ డ్యూ ఉందని, ఎల్.టీ లోన్స్ 23మంది రైతులకు 14,47,661/- ఓవర్ డ్యూ ఉందని మొత్తం అప్పు 1,34,73,228/- ఓవర్ డ్యూ ఉన్నందున రైతులు తిరిగి వారి లోన్లను సికేసిసి లోన్లకు మార్చుటకు ముందుకు వస్తున్నారని ఈ మేరకు సెంట్రల్ బ్యాంకు నుండి కొంతమేర రుణం మంజూరు చేయాలని కోరారు. వారి వెంట సంఘం సీఈవో ఉన్నారు.

# బయ్యారం జూనియర్ కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన

*బయ్యారం,నవంబర్12,ప్రభాతవార్త:*



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ కుమారస్వామి మాట్లాడుతూ ఓటుహక్కును ఎలా వినియోగించుకోవాలి, ఓటరుగా మనం చేయాల్సిన కర్తవం, దాని ప్రాముఖ్యతపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒకే సంతోష్, అద్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు మినరల్ వాటర్ పంపిణీ

*మరిపెడ,నవంబర్12,ప్రభాతవార్త:*

మున్సిపాలిటికేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాలలో ఈ నెల 11 నుండి 14వరకు నిర్వహిస్తున్న క్రీడాకారులకు మంగళవారం వాసవిక్లబ్ మండల అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న ఆధ్వర్యంలో మినరల్ వాటర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.5వేల వ్యయంతో 1000మంది విద్యార్థులకు, 200మంది ఉపాధ్యాయులకు కొరత లేకుండా మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్నామన్నారు. క్రీడాకారులు కష్టపడి కాకుండా ఇష్టపడి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వాసవిక్లబ్ సభ్యులు ఉన్నారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది

*మరిపెడ,నవంబర్12,ప్రభాతవార్త:*



ఓటరుకు ఓటు వజ్రాయుధం లాంటిదని దానిని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని సెయింట్ అగస్టీన్ పాఠశాల ప్రధానోపాద్యాయురాలు సిస్టర్ దీన అన్నారు. మంగళవారం మున్సిపాలిటికేంద్రంలోని స్థానిక సెయింట్ అగస్టీన్ పాఠశాలలో ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భావిభారత పౌరులుగా ఎదిగే విద్యార్థులు ఓటుహక్కు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. జిల్లావిద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఓటుహక్కు వినియోగంపై పాఠశాల నుండి కార్గిల్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు మూలాధారమన్నారు. 18సంవత్సరాలు నిండిన వయోజనులందరు తప్పనిసరిగా ఓటుహక్కు నమోదు చేసుకొని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ఫ్రాన్సీ, నిబిన్ జపమాల, పూజ, ధనమ్మ, షాహిదా, విజయ, రవి, సుమన్, బోధనేతర సిబ్బంది రాజు, శ్రీను, పాఠశాల విద్యార్థిసంఘం అధ్యక్షుడు చరణ్, శ్రీజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణంతో సమస్యలు పరిష్కారం

*కురవి,నవంబర్12,ప్రభాతవార్త:*




మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణంతో మహిళల సమస్యలు పరిష్కారం అవుతాయని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో పద్మ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఏపూరి లతాదేవితో కలసి పాల్గొని మాట్లాడుతూ స్త్రీ విముక్తి పోరాటాలు విజయవంతం కావాలని అందుకు మహిళలు క్రీయాశీల పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారిత దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యాన్ని నిషేదించి అశ్లీల సాహిత్యాన్ని, సమాచార వ్యవస్థను అరికట్టి స్త్రీ రక్షణకు పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో నల్లు సుధాకర్‌రెడ్డి, మామిండ్ల సాంబలక్ష్మి, కరణ రాజన్న, ఫాతిమా, యాకమ్మ, పద్మ, లక్ష్మి, రాణి, మాలి, హలిమ, మాదవి, భాగ్యమ్మ, రాజన్న, ఉపేంద్ర, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్12,ప్రభాతవార్త:*



సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ రూరల్ ఎస్సై వి.దీపిక అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఓటిపి, ఆన్‌లైన్ మోసాలు, కొత్తగా కుటుంబ సర్వే పేరుతో జరుగుతున్న మోసాలు, డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయనవారిని డబ్బులు డిమాండ్ చేస్తున్న మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్‌క్రైమ్ జరిగినట్లైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది సంపత్, అశోక్, బాపూజి, పాఠశాల హెచ్.ఎం సమ్మెట వెంకటేశ్వర్లు, అద్యాపక బృందం పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*మరిపెడ,నవంబర్12,ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఎస్సై సునంద అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రక్షణతో కూడిన ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని మహిళలకు, బాలికలకు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని వేళలా కృషిచేస్తుందన్నారు. ఇందుకోసం ఎవరైతే బాధితులు ఉన్నారో వారు తమ యొక్క వివరాలు తెలుపకుండానే సత్వర న్యాయం పొందేలా షీ టీం వ్యవహరిస్తుందన్నారు. ఎవరు కూడా చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి నడవడికతో క్రమశిక్షణతో మెలుగుతూ గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలన్నారు. పిల్లలు గుడ్‌టచ్, బాడ్‌టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ క్రైమ్‌పై, మానవ అక్రమ రవాణా పట్ల అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు, రమేష్, నవీన్, పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

# బత్తుల నాగన్న కుటుంబానికి పరామర్శ

*కురవి,నవంబర్12,ప్రభాతవార్త:*

మండలంలోని బలపాల గ్రామానికి చెందిన బత్తుల నాగన్న తండ్రి బత్తుల ముత్తయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంగళవారం ముత్తయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బత్తుల నాగన్నను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజి ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, బండి శ్రీనివాస్, బత్తుల శ్రీను, వెంకటనారాయణ, ప్రభాకర్‌రావు, బుచ్చి రామారావు, రజినికాంత్, మల్లయ్య, నారాయణ, నాగేశ్వర్‌రావు, సత్యమయ్య, మదన్, ఎల్లయ్య, వీరభద్రం, వెంకటేశ్వర్లు, శ్రీధర్, రమేష్, శ్రీకాంత్, మోహన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకం

నెల్లికుదురు,నవంబర్ 12, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో యువతపాత్ర కీలకమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ కార్యక్రమ నిర్వాహణ అధికారి మర్సకట్ల అనీల్‌కుమార్ అన్నారు.మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యువ ఓటర్లకు అవగాహణ కల్గిచేలా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం పలువురు ఉపన్యసిస్తూ యువత దేశానికి వెన్నెముక లాంటివారని,రాజకీయ నిర్ణయాధికారం యువతదే అన్నారు.ఓటును అమ్ముకోవడం నేరమని,నూతన ఓటర్లుగా ఓటువేసి ప్రజాస్వామ్యాన్ని దేశాన్ని భవిష్యత్ తరాలకు అదర్శంగా రూపుదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు కవిరాజ్, నాగేశ్వర్‌రావు, బాబు,వెంకటేశ్వర్లు,సతీష్,సుధాకర్,అద్యాపకేతరులు ప్రదీఫ్,కక్కెర్ల లక్ష్మన్,గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఫ్ చెక్కుల అందచేత

ఇనుగుర్తి,నవంబర్ 12, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా రూ.33వేల విలువైన చెక్కును లబ్దిదారురాలు గంజి వసంతకు,రూ.56వేల విలువైన చెక్కును లబ్దిదారుడు పోతరబోయిన సతీష్‌కు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి చిన్నాల కట్టయ్య,గ్రామపార్టీ ఉపాద్యక్షులు దేవులపల్లి వెంకన్న,కుంచాల రమేష్,కొంతం రాములు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రసర్వే సమయాన్ని పొడగించాలి: టిపిటిఎఫ్

నర్సింహులపేట,నవంబర్ 12, ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సమగ్రకుటుంబ సర్వేలో సమస్యలు ఎదుర్కోంటు న్నామని, సమయం లేకపోవడంతో ఒత్తిడికి గురౌతున్నామని క్రమంలో కుటుంబ సమగ్రసర్వే సమయాన్ని పొడగించాలని టిపిటిఎఫ్ మండల అద్యక్షులు క్రాంతికుమార్ అన్నారు.మంగళవారం ఎంపిఓ కిన్నెర యాకయ్యకు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కుటుంబ సర్వేలో ఒకొక్క ఎన్యూమరేటర్‌కు 150 కుటుంబాలు సర్వే చేయాలని ప్రకటించినప్పటికి వాస్తవ రూపంలో అసంఖ్య 2వందలకు పైగా చేరిందని,కుటుంబ వివరాలను సేకరించడం కష్టంగా మారినందున గడువు తేదిని పెంచి ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా కౌన్సిలర్ వేణుగోపాల్,వేణు గోపాల్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి

నర్సింహులపేట,నవంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని పెద్దనాగారం గ్రామానికి చెందిన పులిచింతల విష్ణువర్ధన్‌రెడ్డిని టిపిటిఎప్‌మహబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు అసంఘం నూతన అద్యక్షులు బాలాస్ది రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా విష్ణువర్దన్‌రెడ్డి మాట్లాడుతూ.... ఉపాద్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని,టిపిటిఎఫ్‌తోనే సమస్యల సాధ్యమౌతుందన్నారు.

## వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అన్నధానం

నెల్లికుదురు, నవంబర్ 12, ప్రభాతవార్త



ప్రతి మంగళవారం నిర్వహించే మథర్‌వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అన్నధానం కార్యక్రమంలో బాగంగా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని జయశంకర్ సర్కిల్‌లో కె అక్షిత,కె సతీష్ సహాకారంతో ఏర్పాటు చేసిన అన్నధాన కార్యక్రమంలో ప్రముఖులు మాశెట్టి జమున,ఎస్ అరుణ,కె అక్షిత,ఎస్ లక్ష్మి,టి జ్యోతి,భవాణి,ఈ రమ్య తదితరులు పాల్గొని అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్దవ్యవస్దాపకులు సిరికొండ విక్రమ్ కుమార్,మండల అద్యక్షులు కాసోజు సాయినాథ్,శ్రీధర్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిలేకుండా సర్వే నిర్వహించాలి

చిన్నగూడూరు,నవంబర్12,ప్రభాతవార్త



ప్రభుత్వ ఉపాద్యాయులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కులగణన,సమగ్ర సర్వేను నిర్వహించాలని టిపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు జి.వెంకట్రాంనర్సయ్య కోరారు. మంగళవారం సబందిత వినతిపత్రాన్ని ఎంపిడివోకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేలో 100కుటుంబాలకు పైగా ఉంటే అధనంగా మరో ఎన్యూమరేటర్‌ను నియమించాలన్నారు. ఎలాంటి టార్గెట్ లేకుండా స్వేచ్ఛగా సర్వేను పూర్తిచేసేలా చూడాలన్నారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల బాధ్యులు వెంకన్న, సుగుణాకర్ తదితరులు ఉన్నారు.

## చిన్నగూడూరులో సంత ఏర్పాటు

చిన్నగూడూరు,నవంబర్12,ప్రభాతవార్త



చిన్నగూడూరు మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగాణంలో మంగళవారం సంత ఏర్పాటు చేశారు. ఈ సంతలో అన్ని రకాల కూరగాయాలు అందుబాటు ధరలోనే లభించనున్నాయని నిర్వహకులు తెలిపారు. ఇంతకు ముందు దూర ప్రాంతాలకు చార్జీలు పెట్టుకొని వెళ్లి కూరగాయలు తెచ్చుకునేవారమని ఇప్పుడు ఈ సంత వల్ల ఏ ప్రాంతానికి వెళ్లకుండా ఇక్కడే ఇంట్లోకి అవసరమైన కూరగాయాలు కొనుగోలు చేసుకోవచ్చని మండలకేంద్రానికి చెందిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సంత వల్ల సమయంతో పాటు డబ్బులు ఆదా అవుతాయని పలువురు మహిళలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాద స్థలాల వద్ద పిచ్చిమొక్కల తొలగింపు

తరిగొప్పుల, నవంబరు 12 ప్రభాతవార్త :

రోడ్డుప్రమాదాలు జరగకుండా మూలమలుపుల వద్ద పిచ్చిమొక్కలను రోడ్డుకు అడ్డుగా ఉన్నటువంటి చెట్లకొమ్మలను నర్మెట సీఐ అబ్బయ్య ఆధ్వర్యంలో మంగళవారం తొలగించారు. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచన మేరకు జనగామ, హుస్నాబాద్ వెళ్లేప్రధాన రహదారి తరిగొప్పుల గ్రామం నుంచి బొంతగట్టు నాగారం, బొత్తలపర్రె వరకు రోడ్డుకు అడ్డుగా ఉన్నటువంటి చెట్లకొమ్మలను తొలగించి రోడ్డుపై ప్రయాణం చేసేటువంటి వారికి రోడ్డు పూర్తిగా కనబడే విధంగా చేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సీఐ తెలిపారు. ఆయన వెంట తరిగొప్పుల ఏఎస్ఐ కాసర్ల రాజయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బలపాల పాఠశాలకు టివి బహుకరణ

కురవి,నవంబర్12,ప్రభాతవార్త:



మండలంలోని బలపాల ప్రాథమిక పాఠశాలకు అదేగ్రామానికి చెందిన కొప్పుల రవికుమార్ రూ.12వేల విలువగల ఎల్ఈడి టివిని బహుకరించారు. ప్రముఖ డాక్టర్, సైకియాట్రిస్ట్ దేవులపల్లి కేశవరావు ప్రోత్సహంతో, పాఠశాల ప్రధానోపాద్యాయురాలు తేలుకుంట్ల సునిత అభ్యర్ధన మేరకు రవికుమార్ తన తండ్రి కొప్పుల వెంకన్న జ్ఞాపకార్ధం టివిని బహుకరించినట్లు తెలిపారు. దీంతో ఉపాద్యాయ బృందంతో పాటు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాద్యాయురాలు కె.నర్సింహారెడ్డి, గుండ్రాతిమడుగు కాంప్లెక్స్ సిఆర్‌పి ఉమ, పాఠశాల ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## దళారుల నుండి రైతులను కాపాడేందుకే కొనుగోలు కేంద్రాలు

మరిపెడ,నవంబర్12,ప్రభాతవార్త:



దళారుల నుండి రైతులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నూకల అభినవ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పురుషోత్తమాయగూడెంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తేమ, తాలు, మట్టి లేకుండా ఆరబోసిన నాణ్యమైన వరిధాన్యాన్ని తీసుకొచ్చి ఎ వన్ గ్రేడ్ ధర పొందాలన్నారు. ఏ వన్ రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 ధర కల్పిస్తున్నారన్నారు. వరి ధాన్యానికి అధనంగా మరో 500బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్, ఏపిఎం రాములు, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వరిగడ్డి దగ్ధం

రఘునాథపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త:



ట్రాక్టర్‌లో వరిగడ్డి తీసుకొస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌తీగలు తగిలి వరిగడ్డి దగ్ధమైన సంఘటన మండలంలోని వెల్దిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాసన్నగూడెం గ్రామానికి చెందిన నకీర్త అనిల్ వెల్ది గ్రామంలోని పంట పొలాల నుంచి దాసన్నగూడెం ట్రాక్టర్లో వరిగడ్డి తీసుకెళ్లుతున్నారు. ఇదే క్రమంలో గడ్డిలోడుతో వస్తున్న ట్రాక్టర్ వెల్లి సమీపంలో విద్యుత్ తీగలకు తగలడంతో మంటలు లేచి వరిగడ్డికి అంటున్నాయని, ఇది గమనించిన స్థానికులు పోలీస్‌స్టేషన్‌కు, ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, స్థానిక ఎస్ఐ నరేష్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకని మంటలను అర్పివేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వరిగడ్డిని తరలించే సమయంలోరైతులు ట్రాక్టర్లో గడ్డిని ఎత్తుగా తీసుకెళ్లరాదని సూచించారు.

# సనాతన శివాలయానికి కార్తీకశోభ

## కార్తీకపౌర్ణమి వేడుకకు ముస్తాబు

## ఈనెల 15న దీపోత్సవ సంబురం

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*

గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం కార్తీక శోభతో వెలిగిపోతోంది. శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసంగా చెప్పుకునే కార్తికమాస ఉత్సవాలను ఆలయంలో ఈనెల 2నుండి నిరంతర ప్రత్యేక కార్యక్రమాలతో నిర్వహిస్తున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ఆలయంలో ఏకశిలపై కొలువుదీరి ఉన్న శివపార్వతుల విగ్రహాలను మంగళకరంగా అలంకరించి నిత్య పూజలు నిర్వహిస్తుండగా ప్రతిరోజు వేకువ జామున్నే గుడికి వెళుతున్న భక్తులు ఆదిదంపతులను తనివితీరా దర్శించుకొని పులకించిపోతున్నారు. అదేవిధంగా ఆలయంలోని మరో గర్భగుడిలో ఉన్న శివలింగానికి కూడా ఉదయం, రాత్రి వేళల్లో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పంచా నాదాలతో హారతి పడుతున్నారు. రోజుకోరకంగా ఫల, పత్ర, పుష్పాలతో, వివిధ రకాల ధాన్యాలతో, కరెన్సీ నోట్లతో శివలింగాన్ని అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభంపై ప్రతిరోజు రాత్రి ఆకాశదీపాన్ని ఆవిష్కరిస్తున్నారు. ఇదే మాసంలో మధ్యలో వచ్చిన నాగులచవితి పండుగను కూడా ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. కాగా ఈనెల 15న కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రత్యేక వేడుకలు నిర్వహించేందుకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని రంగురంగుల విద ్యుద్దీపాలతో అలంకరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆరోజు ఉదయం 4



గంటల నుండే అభిషేకాలు, అర్చనలు ప్రారంభిస్తారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంపై అదేరోజు రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించి ఆ తర్వాత దీపోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీపోత్సవం తర్వాత జ్వాలాతోరణ వేడుక, తీర్థప్రసాద వితరణతో కార్తీకపౌర్ణమి పర్వదిన కార్యక్రమాలను ముగిస్తారు. దీపోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రమిదలు ఏర్పాటు చేస్తారని, ఇందులో పాల్గొనే భక్తులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి నూనె, వత్తులతో రావాలని ఆలయ కమిటి కోరింది. దీపోత్సవానికి ఈసారి ఎలాంటి రుసుము వసూలుచేయడం లేదని కమిటి ప్రకటించింది.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

*కేసముద్రం, నవంబర్ 12, ప్రభాతవార్త*

కేసముద్రం మండలానికి చెందిన అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కేసముద్రంకు చెందిన టియుడబ్ల్యుజె (ఐజెయు) స్టేట్ హౌజ్‌సైట్స్, వెల్ఫేర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి సంపత్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్‌తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందజేసారు. కేసముద్రం మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారు గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పటి నుండి తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు తర్వాత గత ప్రభుత్వం వరకు అనేక పర్యాయాలు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేయాలంటూ ప్రజాప్రతినిధులకు, అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, రెండు పర్యాయాలు స్థలాలు కేటాయించినప్పటికీ చివరి క్షణంలో అవి జర్నలిస్టులకు



చెందకుండా పోయాయని సంపత్‌కుమార్ కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఈసారైనా ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి జర్నలిస్టుల కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, వేల్పుల రాజేశ్వర్‌రావు, దూదికట్ల రామాచారి, బండారు మధు, కొండ్రెడ్డి యాకుబ్‌రెడ్డి, రాములు, పిన్ని రాము, చాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భాధితులకు మాజీ ఎంపిపి పరామర్శ

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు గాయపడి, అనారోగ్యానికి గురైన పలువురిని గూడూరు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిల ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. గూడూరులోని ఎస్సీ కాలనీకి చెందిన నాగుల మహేందర్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన వీరు బియ్యం సాయంగా అందజేసారు. అదేవిధంగా గూడూరు, చంద్రుగూడెం, కలకత్తతండా ప్రాంతాలకు చెందిన ఇండ్ల శ్రీకాంత్, ఎండి అంకూస్, వాంకుడోతు దేవన్నలు అనారోగ్యంతో భాధపడుతుండగా వారిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, హెచ్చు శివకృష్ణ, పెసరి శివ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ డి డి ని సరేండ ర్ చేయాలని పి ఓ కు తుడుందెబ్బ పిర్యాదు

*కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త :*

మహబూబాబాద్ జిల్లా గిర్జన సంక్షేమ అధికారి సైదా మాలోతు ఈ కార్యాలయం లో తన విధులను నిర్వర్తించడం లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ కార్యాలయం లో అందుబాటులో ఉండకుండా పిర్యాదు దారులకు నిరుపయోగంగా ఉంటున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితీ తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి ఐటీడీఏ పీవోకు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఉన్న పాఠశాల లు హాస్టల్స్ ను సందర్శించడం లేక పోవడం తో వాటి యొక్క పని తీరు లో ఎలాంటి మార్పులు రాక పోగా విద్య అభివృద్ధి కుంటుబడు తుందని, వయసు రీత్యా సైతం డీ డీ సైదా మాలోత్ ఆరోగ్య పరిస్థితి బాగాలేనందున ఆయన విధులకు హాజరు కావడం లో శ్రద్ధ చూపించడం లేదని అందుకే ఆయనను హెడ్ ఆఫీస్ కు బదిలీ చేసి మహబూబాబాద్ కార్యాలయం కు చిత్త శుద్ధి తో పని చేసే అధికారిని నియమించి గిర్జన సంక్షేమం ను మరింత మేరుగు పర్చాలని తుడుందెబ్బ వినతిపత్రం సంపర్పించగా పీ ఓ కు ఇవ్వగా సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలన చేసి పరిష్కారం చేస్తానని, హామీ ఇచ్చారు. కార్యక్రమం లో రాష్ట్ర కో కన్వీనర్స్ ఆగబోయిన రవి,పడిగే నాగేశ్వర్రావు, సిద్దబోయిన సంజీవ్ పోడెం బాబు,ఈక విజయకుమార్ లు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజలు సహకరించాలి

*కొత్తగూడెం నవంబర్ 12 ప్రభాతవార్త :*



జిల్లా నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్. వల్లెపు రంజిత్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో అన్ని గ్రామాల ప్రజలు సర్వేకు వచ్చినటువంటి అధికారులకు సహకరించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ మరియు జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ వల్లపు రంజిత్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ(సీతక్క) ఆదేశాల మేరకు మంగళవారం ప్రకటనలో కోరారు. రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కుల గణన పై ఖచ్చితమైన హామీ ఇచ్చారని కుల గణన అంటే మనమెంతో మనకంత అనే నినాదం పై రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే ద్వారా చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు.

# విద్యార్థుల కు ఓటు పై అవగాహన సదస్సు

*కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త :*

మహబూబాబాద్ జిల్లా డిఈ ఓ ఆదేశాల మేరకు కొత్తగూడెం మండల కేంద్రంలో ని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ బాయ్స్ నందు మంగళవారం ఓటర్ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులందరూ ఓటర్స్ గానూ, కొందరు పోలీస్ గార్డుగాను, కొందరు ప్రెసిడింగ్ ఆఫీసర్స్, పోలింగ్ ఆఫీసర్స్, పోలింగ్ ఏజెంట్లు, అందరూ ఆ వాళ్ల వాళ్ల బాధ్యతలు నిర్వహించడం జరిగింది స్థానిక ఏటిడిఓ భాస్కర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓట్లపై అవగాహన కలిగి ఉండాలని,రహస్య ఓటింగ్ విధానం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా ముందుకు నడిపించుటకు భాగంగాను ఈ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు ఇన్నోవేటివ్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయుట కోసం ఈ పాఠశాలలో స్థానిక సాంఘిక ఉపాధ్యాయులైనటువంటి. మంగీలాల్ , ప్రభాకర్, సీతమ్మ, కొమ్మక్క, విజయలక్ష్మి , విజయ, స్వరూప తోపాటూ విద్యార్థులు పాల్గొన్నారు




# తీగలవేణి పిఎస్‌ను సందర్శించిన ఎమ్మీఓ

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలోని పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా గూడూరు ఎమ్మీఓ రవికుమార్ మంగళవారం తీగలవేణి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిలను తెలుసుకున్నారు. తన గురువుతో పాటు ఒకే మండలంలో తాను విధులు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా గురువు పని చేసే పాఠశాలను ఆయన శిష్యుడు ఎమ్మీఓ హోదాలో సందర్శించి తనిఖీ చేయడం ప్రత్యేకతను సంతరించుకుందని ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభిప్రాయపడ్డారు. తనిఖీ సమయంలో హైస్కూల్ హెచ్ఎం ఫరూఖ్, ఉపాధ్యాయులు ధర్మానాయక్, ఈకె లక్ష్మయ్య, ఉదయ్ కిరణ్, రేణుక, రాములు, ప్రవీణ్ ఉన్నారు.

# 14న ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*

వివిధ కేసుల నేపథ్యంలో సీజ్ చేసిన పలు వాహనాలను ఈనెల 14న బహిరంగ వేలం వేస్తున్నట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఉన్న వాహనాల్లో ఒక మినీ గూడ్స్‌వెహికిల్, టాటా మాంజా కారు, కొన్ని ద్విచక్రవాహనాలు వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ వేలములో పాల్గొను వారు కార్యాలయం వద్ద ఉన్న వాహనాలను స్వయంగా చూసుకొని వాటికి అవసరమైన డిపాజిట్లు వేలం రోజు ఉదయం 10 గంటల లోపు చెల్లించాలని సిఐ కోరారు. జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

# తహసిల్ కార్యాలయ సిబ్బంది నిరసన

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*



వికారాబాద్ జిల్లాలో కలెక్టర్‌తో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులపై ఈనెల 11న జరిగిన దాడిని ఖండిస్తూ గూడూరు తహసిల్ కార్యాలయ సిబ్బంది మంగళవారం నిరసన వ్యక్తం చేసారు. ఈమేరకు తహసిల్దార్ స్వేత, డిటి కోమలతో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి సంఘటనకు పాల్పడిన వారిపై చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మల్లయ్య, షబానాబాను, సర్వేయర్ రాజు, బెజ్జం భరత్‌కుమార్, రమ, సమ్మయ్య, నారాయణ, మహేష్, చరణ్, వీరస్వామి, నాగరాజు, సాలమ్మ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

*కేసముద్రం, నవంబర్ 12, ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్‌మాదిగ డిమాండ్ చేసారు. మండలంలోని కలవల గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాట ఇచ్చి మోసం చేసాడని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండా ఆ దామాషాలో రిజర్వేషన్లు పాటించకుండా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టడం సరైందికాదన్నారు. కమీషన్‌ల ఏర్పాటు పేరిట కాలయాపన చేస్తూ ప్రభుత్వం రోజులు గడుపుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కంటిపుడి అరుణ్‌కుమార్, మురగుండ్ల యాదగిరి, యుగంధర్, మురగుండ్ల గాలన్న, కండిపటి పెద్ద వెంకన్న, జల్లె హరీష్, జల్లే యాకయ్య పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలుగొద్దు

### -కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,నవంబర్12,(ప్రభాతవార్త):*

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యల ఉంటాయన్నారు. రైతుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ నెంబర్ 7995050789 నెంబరును సంప్రదించాలన్నారు. అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని వ్యవసాయ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ ధాన్యం మ్యాచ్చూర్ వచ్చిన తర్వాత కేంద్రాలకు తీసుకొచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులు, టార్పాలిన్స్, ప్యాడి క్లీనర్స్, సంబందిత ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం తనికీలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం షెడ్యుల్ ప్రకారం వెంటనే తరలించాలని, రవాణా సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చింది ఎంత కొనుగోలు చేసారో వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్‌ఓ ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, ఆయా మండలాల తహశీల్దార్లు, ఎఈవోలు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే పల్లా

*బచ్చన్నపేట, నవంబరు 12 (ప్రభాతవార్త) :*

పక్షవాతం వచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు తన కుమార్తె వివాహానికి సాయంకోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అండగా నిలిచారని చల్ల ఇండస్ట్రీస్ అధినేత, సామాజికవేత్త చల్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పడమటికేశ్వాపూర్ గ్రామంలో రావుల ఆనందం అనారోగ్యం కారణంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురై కుమార్తె వివాహానికి సాయంకోసం ఎదురుచూస్తున్నాడని చల్ల శ్రీనివాస్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యేకు తెలియచేయడంతో మానవతా ధృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే రూ.25వేలు వెంటనే అందచేయగా, ఆ డబ్బులను చల్ల శ్రీనివాస్‌రెడ్డి బాధితుడు ఆనందం ఇంటికి వెళ్లి అందచేశారు. ఆ కుటుంబం ఉన్న పరిస్థితుల్లో ఎమ్మెల్యే సాయం అందించడంపట్ల ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వారు ఈసందర్భంగా తెలియచేశారు.



## రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### -వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్

*రఘునాథపల్లి, నవంబరు 12 (ప్రభాతవార్త) :*

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. మండలంలోని నిడిగొండలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యాలను పరిశీలించి తూకం ఎంత వేస్తున్నారు, తేమశాతం ఎంత ఉండేలా తీస్తున్నారని రికార్డులను పరిశీలించి నిర్వాహకులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతుల ధాన్యం తూకం వేసిన వెంటనే మిల్లుకు పంపించి రెండు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా నిర్వాహకులు చొరవ తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమశర్మ, స్థానిక ఎస్ఐ డి.నరేష్‌యాదవ్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలి

### - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*బచ్చన్నపేట, నవంబరు 12 (ప్రభాతవార్త) :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారి మండల ప్రత్యేకాధికారి రామారావు నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలోఎన్యుమరేటర్స్ చేస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక రాజకీయ విద్య, ఉపాధి పలు వివరాల సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు వాస్తవ వివరాలతో సమాచారాన్ని అందించాలని సూచించారు. ఎన్యుమరేటర్లు సర్వేను సకాలంలో పూర్తిచేసి ప్రజల అపోహలను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం కృష్ణంరాజు, జీపీ సిబ్బంది యోసుఫ్, ఎన్యుమరేటర్లు, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు, వీఓఏలు పాల్గొన్నారు.



## సొసైటీ కేంద్రాల్లో జిల్లా అధనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

*బయ్యారం,నవంబర్12,(ప్రభాతవార్త):*

మండలంలోని కొత్తపేట, బయ్యారం రైతు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్లను మంగళవారం జిల్లా



అధనపు కలెక్టర్ లేనిన్ వత్సవ్‌టోప్పో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్లలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నిబ్యాగులు, టార్పలిన్‌లు, అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. వారి వెంట బయ్యారం తహశీల్దారు బి.విజయ, వ్యవసాయశాఖ అధికారి రాంజీ, ఎంపిడివో విజయలక్ష్మి, రైతుసహకార సంఘం సిబ్బంది సీఈవో, అపర్ణ, సతీష్, సురేష్, రైతులు ఉన్నారు.

## వ్యాపారులు మార్కెట్ చెస్ కట్టకుండా సరుకు తరలిస్తే చర్యలు

### -వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సుచిత్ర

*బయ్యారం,నవంబర్12,(ప్రభాతవార్త):*

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలో వ్యాపారం చేసే వారు మార్కెట్ చెస్ ఫీజు చెల్లింపు లేకుండా ధాన్యం సరుకు అక్రమ రవాణా చేస్తే చర్యలు



తప్పవని మార్కెట్‌శాఖ కార్యదర్శి సుచిత్ర అన్నారు. మంగళవారం బయ్యారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెస్ చెల్లించకుండా అక్రమమార్గంలో రవాణా చేస్తూ పట్టుబడితే వారిపై మార్కెట్‌శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. లైసెన్స్ వ్యాపారులకు విషయం తెలియజేసినప్పటికీ వారు వక్రమార్గంలో సరుకును తరలిస్తున్నట్లు మాదృష్టికి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్‌పోస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి ప్రజ్వలనకు రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోగల శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 15న (తత్కాల) కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5గంటలకు అఖండ జ్యోతి దర్శనం, గిరిప్రదక్షిణ, లక్షదిపోత్సవం నిర్వహిస్తున్నందున ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, సూపరింటెండెంట్ వెంకటయ్య జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి కార్తీక మాసోత్సవ ఆహ్వాన పత్రికను అందించి అఖండ జ్యోతి ప్రజ్వలనకు రావాలని ఆయనను కోరారు.

